Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 334 పేజీలు 8 వెల : 5 శనివారం 10 మే 2025




## విశాఖ-అబుదాబి మధ్య విమాన సర్వీస్

### జూన్ 13న ప్రారంభిస్తున్నట్లు రామ్మోహన్ వెల్లడి



2లో

## దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు



కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

తల్లిదండ్రులకు పవన్ కళ్యాణ్ పరామర్శ

మురళీ నాయక్ కుటుంబానికి బాబుపరామర్శ

2లో



2లో

## పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

### గురుద్వారాలపై దాడులకు చెక్

అబద్ధాల ప్రచారంతో ప్రపంచాన్ని నమ్మించే యత్నం

విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

# పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

పేదవారు పైకి వ్చేవరకు పోరాడుతా

అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి

పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం

హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు



**అనంతపురం:** పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమాన తలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. పేదరికం వల్ల ఎవరికి చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టెక్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టుబెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.



2లో

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

### త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

### గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా

### తోణ చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ



## ఏపీ హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘన..

### డిప్యూటీ కలెక్టర్‌కు సుప్రీంకోర్టు డిమోషన్

> కోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన అధికారి హోదాను తగ్గిస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.

దిల్లీ: కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన అధికారికి సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఆయన హోదాను తగ్గిస్తూ కీలక తీర్పును వెలువరించింది. డిప్యూటీ కలెక్టర్ తాతా మోహన్‌రావును ఎమ్మార్వోగా డిమోట్ చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో ఏపీ హైకోర్టు ఆదేశాలు ఉల్లంఘించిన మోహన్ రావుపై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ సీఎస్‌కు ఆదేశాలు ఇచ్చింది. అధికారులు చట్టానికి అతీతులమనే భావన తగదని ఈ సందర్భంగా జస్టిస్ గవాయి ధర్మాసనం వ్యాఖ్యానించింది.గతంలో గుంటూరు తహసీల్దారుగా పనిచేసిన తాతా మోహన్‌రావుకు గుంటూరులోని ఒక ప్రాంతంలో ఆక్రమణలను తొలగించవద్దని 2013 డిసెంబర్ 11న హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, హైకోర్టు ఆదేశాలను ఆయన ఉల్లంఘించి 2014లో ఆక్రమణల్ని తొలగించారు. దీంతో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన మోహన్ రావుకు హైకోర్టు రెండు నెలలు జైలు శిక్ష విధించింది. హైకోర్టు తీర్పును ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన మోహన్‌రావుకు తహసీల్దార్‌గా డిమోషన్ కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

### యుద్ధంలో నా సేవలు అందిస్తా

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన



2లో

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం

తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట

ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు

రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన

ఇప్పటికే నగరానికి చేరుకున్నసుందరీమణులు

మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

> ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది.



2లో

## పింఛన్ సొమ్ముతో మొక్కు చెల్లింపు..

### వృద్ధురాలికి పవన్ పాదాభివందనం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన నిరాడంబరతను చాటుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన విజయాన్ని కాంక్షిస్తూ వేగులమ్మ అమ్మవారికి మొక్కులు మొక్కి.. తన పింఛను సొమ్ముతో మొక్కులు చెల్లించిన వృద్ధురాలిని పవన్ కృతజ్ఞతాపూర్వకంగా సన్మానించారు. పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన వృద్ధురాలు పోతుల పేరంటాలు.. తన పింఛను సొమ్ముతో అమ్మవారికి రూ.27వేల విలువైన గరగ చేయించి కానుకగా సమర్పించారు. ఈ విషయం తెలుసుకున్న పవన్.. ఆమెను మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించారు. ఆమెతో ఆప్యాయంగా ముచ్చటించారు. చీర పెట్టి సన్మానించారు. ఆమె బాగోగులు తెలుసుకుని ఆర్థిక సాయం అందించారు

# ఆర్మీ హెడ్ క్వార్టర్స్..

## విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు



న్యూఢిల్లీ: భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ–లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందిని వ్యోమికా సింగ్ తెలిపారు.

ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమనాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్–పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ– జరిగింది. చొరబాటు– ఘటనలు చోటు– చేసుకుంటు–న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు–పెట్టినట్లు– ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

## విశాఖ-అబుదాబి మధ్య విమాన సర్వీస్

న్యూఢిల్లీ: ఏపీ ప్రజలకు మరోశుభవార్త అందించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అబుదాబి, బెంగళూరు, భువనేశ్వర్ ప్రాంతాలకు కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. విమానయాన సర్వీసుల విస్తరణతో రాష్ట్రమంతటా కనెక్టివిటీని పెంచేందుకు కొత్త విమానాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం– అబుదాబి మధ్య జూన్ 13 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని మంత్రి వెల్లడించారు. ఈ విమాన సర్వీసులు వారానికి నాలుగు రోజుల పాటు– నడుస్తాయని పేర్కొన్నారు. అలాగే, విశాఖ– భువనేశ్వర్ విమాన సర్వీసు జూన్ 12 నుంచి ప్రారంభం కానున్నట్లు– తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఏపీ, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయని

పేర్కొన్నారు. విజయవాడ – బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు జూన్ 2 నుంచి ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలోని ప్రధాన –టె–క్ హబ్‌లలో ఒక–టైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చని తెలిపారు.

## దేశం కోసం వీరమరణం పొందాడని కితాబు

**అమరావతి:** భారత్ – పాకిస్థాన్ యుద్ధ భూమిలో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీ నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ

త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వీరజవాన్ మురళి తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిదని.. వారు ధైర్యంగా ఉండాలని కోరుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి మరణించిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారన్నారు. ఈ వీరుడి తల్లితండ్రులు జ్యోతి బాయి, శ్రీరామ్ నాయక్, ఇతర కుటు–ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

**హైదరాబాద్:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు– పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్గానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం



**ఖమ్మం:** ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ– చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ–ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ– సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ–లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు–న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు–కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ– చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

**హైదరాబాద్:** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్– 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ –2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, దప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు– చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు–లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు– జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు– కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు–గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు–ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే దప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.

## పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

న్యూఢిల్లీ: భారత్‌లోని ప్రార్థన స్థలాలనుపాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రధానంగా గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం చేసిందని అన్నారు. అయితే దీనిని భారత్ తిప్పికొట్టిందని అన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను

భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్ష్యంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచు కున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనం అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు– విక్రమ్ మిస్రీ తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

## పాక్‌కు గుణపాఠం..ప్రతి భారతీయుడి లక్ష్యం

లక్నో: పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పడం ప్రతి భారతీయుడి సంకల్పమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తాజాగా లక్నోలో జరిగిన మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన శత్రుదేశంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ – పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. ఇటీవల దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పాల్గొనడం అందరం చూశాం. ఇది వారి సిగ్గులేని చర్యకు నిదర్శనం. దాయాది దేశం (శీషశ) ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పించడం మాత్రమే కాదు దాన్ని పెంచి పోషిస్తోంది. ఈ విషయం ప్రపంచం మొత్తం కళ్లారా చూసింది. ఉగ్రవాదంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న పాక్.. ఇప్పుడు దాని ఉనికి కోసం పోరాడుతోంది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణం అందరినీ కదిలించింది. ఆ అనాగరిక చర్యకు పాల్పడిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ వదలకూడదని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నారు. ఆ ఘటన జరిగిన నాటినుంచి పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడమే ప్రతి భారతీయుడి సంకల్పంగా మారింది. మన సాయుధ దళాలు పాక్‌కు తగిన బుద్ధి చెప్పాయి. ప్రపంచం ముందు పాకిస్థాన్ ఒంటరిగా విలపిస్తోందని యోగి అన్నారు. ఈ పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని సాయుధ దళాలకు మద్దతు ఇవ్వాలని పౌరులను ఆదిత్యనాథ్ కోరారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో భారతీయులంతా బాధ్యతాయుతంగా ఉండాలి. ఇలాంటి సమయంలో వదంతులు వ్యాప్తించే అవకాశాలు ఉన్నాయి. వాటిపై అప్రమత్తంగా ఉంటూ ప్రధాని మోదీనాయకత్వంపై పూర్తి నమ్మకంగా ఉండాలి. ఈ పోరులో భారత్ కచ్చితంగా విజయం సాధిస్తుందని

యోగి ఆదిత్యనాథ్ ధీమా వ్యక్తంచేశారు. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' దెబ్బకు పాక్ అతలాకుతలం అవుతోంది. ఆ దేశ ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దారుణంగా తయారైనట్లు– తెలుస్తోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాల కోసం వెంపర్లాడుతోంది. తమకు ఆర్థికసాయం చేయాలని వేడుకుంటోంది. దీనిపై పాక్ పెట్టిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

**హైదరాబాద్:** పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక– వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

న్యూఢిల్లీ: భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర

హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు– తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు– ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు–బడి ఉండాలని సూచనలు చేసింది.

ఉత్తేజిత దినపత్రిక



# టిడిపి నేతలు వైసిపికి అండగా ఉంటారా ?

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి, మే 09**




ఎంతో ఉత్కంఠ భరితంగా కొనసాగిన నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాసతీర్మానాన్ని ఎంపీ వర్గీయులు ఎత్తగొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకే పార్టీలో ఉంటూ వైసీపీ పంచన అంట కాగాడం కరెక్తే నాఅంటూ ప్రజల్లో చర్చ కొనసాగుతుంది .వివరాలు ఇలా ఉన్నాయి వైసీపీ పాలనలో పార్టీ అభ్యర్థి అయిన దాసి సుధాకర్ రెడ్డిని నాటి ప్రభుత్వం నందికొట్కూర్ మున్సిపల్ చైర్మన్గా నియమించింది .కాగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసిపి నేతలు ఎన్ని ఎత్తులు వేసిన ఓటర్లు తుంగలోకి చంద్రబాబుకు బాసటగా నిలిచి ఆంధ్రప్రదేశ్ పాలకుడిగా ఆయనను కుర్చీలో కూర్చోబెట్టారు. ఇక్కడితోనే కథ మొదలైంది నందికొట్కూరులో తెలుగుదేశం పార్టీ గ్రూపులుగా విడిపోయింది తెలుగుదేశం పార్టీ గెలిచిన వెంటనే మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు నంద్యాల పార్లమెంట్ ఎంపీ ఇంటిదగ్గర సమావేశం అయ్యారు వారితో మాట్లాడి తాము కూడా తెలుగుదేశం పార్టీలో చేరుతామని స్పష్టం చేశారు అందుకు ఎంపీ సుమ్మతి తేలపడంతో ఇకతనకు పదవి గండం ఉండదని మున్సిపల్ చైర్మన్ సంతోషించారు .ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. గత పాలకుల నాటిసమయంలో మొల్ల జాకీర్ హుస్సేన్ కు చైర్మన్ పదవి ఇస్తారని కార్యకర్తలంతా ఆశపడ్డారు కానీ వారికి వైస్ చైర్మన్ పదవి ఇచ్చి నప్పటికీ వారు సంతృప్తికరంగా లేరు. దాంతో మొన్నటి ఎన్నికల్లో ఎన్నికల కన్నా ముందు తెలుగుదేశం పార్టీలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి శివానందరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు .ఎమ్మెల్యే విజయానికి కృషిచేసి ఎమ్మెల్యేగా జై సూర్యను గెలిపించుకున్నారు వారికి చైర్మన్ గిరి వరిస్తుందని నందికొట్కూర్ నియోజకవర్గం ప్రజలు ఆనాడే అభిప్రాయపడ్డారు .అందుకు తగ్గట్టుగానే చైర్మన్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేకు అండగా ఉండాల్సింది పోయి వైసిపి పంచనా చేరింది. దాంతో ఎమ్మెల్యే వర్గంలో 16 మంది కౌన్సిలర్లు ఉన్నప్పటికీ కోరం లేక సభను వాయిదా వేశారు. అసలు చైర్మన్ తెలుగుదేశం పార్టీయేనా లేక వైసిపి పార్టీ ఆ అన్నదానిపై ఆయనకు మరో చిక్కుముడి ఎదురైంది. పదవి నిలిచిందని సంతోషించాలా లేక ఏ పార్టీ పేరు చెప్పుకోవాలో తెలియక కొట్టుమిట్లాడుతున్నట్టు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఆయనకు అండగా నిలిచిన తెలుగుదేశం నాయకులైన ప్రజలకు సమాధానం ఇచ్చుకోవాల్సిందే లేదంటే నందికొట్కూర్ నియోజకవర్గంలో వైసిపి తెలుగుదేశం పార్టీ రెండు కలిసిపోయాయి అన్న ప్రశ్న ప్రజల్లో ఉదయిస్తుంది. ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం నేతలు వైసిపి వారి పార్టీపంచన చేరి వైసిపి పార్టీ అభ్యర్థి అయిన చైర్మన్ కు అవిశ్వాస తీర్మానం నుండి గట్టెక్కించారు. కానీ ఈ నేతలు ఇరుక్కుపోయారు. రేపు అధిష్టానానికి ఏమని సమాధానం చెబుతారో అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో కాలమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు

**కర్నూలు, మే 09:- ఉత్తేజిత ప్రతినిధి, మే 09**

దేశ రక్షణకు ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుఘనంగా నివాళులు అర్పించారు..శుక్రవారం అనంతపురం జిల్లా పర్యటన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకున్న ముఖ్యమంత్రి కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండ పంచాయతీకి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు..వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థిస్తూ, వారి చిత్రపటం ముందు పుష్పగుచ్ఛాన్ని ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు..ముఖ్యమంత్రి తో పాటు ఈ



కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, డీఐజీ కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్పీ, కర్నూలు జిల్లా ఇంచార్జి ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తదితరులు కూడా వీర సైనికుడు మురళీ నాయక్ కు నివాళులు అర్పించారు. అనంతరం కర్నూలు ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళారు...

## 340 సి రోడ్డు వెడల్పునకు భూమి యజమానులు సహకరించాలి

### మే 16 లోపల యజమానులు వారి డాక్యుమెంట్లు సమర్పించాలి

### జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య...

**కర్నూలు , మే 9:- ఉత్తేజిత ప్రతినిధి, మే 09**




కర్నూలు నగరం గుండా వెళ్లే 2.3 కిలోమీటర్ల పొడవైన నంబర్ 340- సి రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమానికి సంబంధించిన భూ యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కోరారు.శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్ సమావేశం మందిరంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి నందికొట్కూరు రోడ్డు లో శ్రీ సాయి గార్డెన్స్ వరకు రోడ్డు వెడల్పులో ప్రభావితమయ్యే భవన మరియు స్థలము యజమానులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశం లో మీ అందరి కోరికపై 120 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని, కావున భవన , స్థలం యజమానులు వెంటనే తమకు సంబంధించిన డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కి అందించి మున్సిపల్ అధికారులకు కు సహకరించాలని కోరారు.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన రివైజ్డ్ వాల్యుయేషన్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వారి వాల్యుయేషన్ ) ప్రకారం ఖాళీ స్థలానికి టిడిఆర్ బాండ్ల రూపంలో మరియు భవనాలకు వాటి ప్లింత్ ఏరియా ను బట్టి ఆర్ అండ్ బి విభాగం వారు చేసే వ్యాల్యూషన్ బట్టి నగదు చెల్లించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ భూ యజమానులకు తెలియజేశారు. మే 16 లోపల యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వాటిని వెంటనే స్క్రూటినీ చేసి అప్రూవల్ చేయడం జరుగుతుందని , తదుపరి సర్వే చేసి రోడ్డును నిర్మించడం కూడా జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. యజమానులు వీలైనంత త్వరగా డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కు అందజేసి సహకరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కొంతమంది యజమానులు అడిగిన సమస్యలకు జాయింట్ కలెక్టర్ సమాధానమిచ్చారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ... భూమి యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాన్ని 100 అడుగుల వెడల్పు ఉండే విధంగా ఒప్పించడం జరిగిందని కావున వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు కార్యాలయానికి ఆలస్యం లేకుండా అప్పగించి సహకరించవలసిందిగా కోరారు. ఇంతవరకు 90 మంది డాక్యుమెంట్లు సమర్పించారని, మిగిలిన వారు వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భూ యజమానుల అనుమానాలు , సమస్యలను సహృదయంతో పరిష్కరిస్తామని,ఎటువంటి అనుమానాలు లేకుండా డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వేగంగా మిగిలిన పనులు చేస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ , భూ యజమానులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

### మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, మే 09:-**

భారత ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈ మేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిస కాకుండా సంపూర్ణ అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25 పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రవికుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఐఓ సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తు పదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు మాదకద్రవ్యాల నివారణకు సంబంధిత అధికారుల నుండి నివేదికలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదే విధంగా పాఠశాల, కళాశాలలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన సమూహ ముఖ్య కూడలి ప్రాంతాలలో

హోర్డింగులు ఏర్పాటుతో పాటు, వాల్ పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. కళాజాత బృందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలు కళాశాలలోని ఆడిటోరియం, క్యాంటీన్, లైబ్రరీలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలను భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ కోసం జూన్ 1వ తేది నుండి జూన్ 26వ తేది వరకు సంబంధిత అధికారులు బృందాలుగా వెళ్లి నిర్దేశించిన కార్యక్రమాలను చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. బలహీన వర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏ మత్తు పదార్థం సేవిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు, అనారోగ్యాలు కలుగుతాయో అన్న అంశాలపై అవగాహన తీసుకురావాలన్నారు.అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25లో చేర్చాల్సిన అంశాలపై డిఈఓ, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పిడి, జువైనల్ హోం సూపరింటెండెంట్, డిఆర్డిఎ కోఆర్డినేటర్, డిఐఓ, మెప్మా, వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వివరించారు.డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

# యుద్ధానికి కాలుదువ్విన పాక్..పీచమణచాల్సిందే !

పాకిస్తాన్ ఉగ్రవాదానికే జై కొట్టింది. పహల్గామ్ దాడికి ప్రతిగా భారత్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడికి దిగింది. వందమంది ఉగ్రవాదులను హతమార్చింది. కానీ దీనిని తట్టుకోలేకపోయిన పాక్...భారత్‌పై డ్రోన్ దాడులతో యుద్ధానికి కాలుదువ్వింది.మొత్తంగా ఇప్పుడు భారత్, పాక్‌ల మధ్య యుద్ధం అనివార్యం అయ్యింది. ఉగ్రవాదులను అంతమొందిస్తామని, వారికి అండగా ఉండబోమని ప్రపంచానికి చెప్పాల్సిన పాకిస్థాన్ భారత్‌తో యుద్ధానికి సిద్ధమయ్యింది. ఈయుద్ధం ఇక ఇదే చివరిది కావాలి. పాక్ ప్రపంచపటంలో ఉంటుందా లేదా తేల్చాలి. గతానుభవాల దృష్ట్యా భారత్ గట్టి గుణపాఠం చెప్పాలి. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తే తట్టుకోలేక పోయిన పాక్ భారత పౌరులు లక్ష్యంగా దాడులకు దిగింది. మన రక్షణ దళాలు అత్యంత సమర్థంగా వాటిని తిప్పికొట్టడమే గాకుండా కరాచీకి చెందిన నావల్ బేస్‌పై దాడులు చేసింది. అలాగే లాహోర్ ఎయిర్ బేస్‌ను ధ్వంసం చేసింది. మొత్తంగా ఇది పరిమిత యుద్ధంగా గాకుండా పూర్తిస్థాయి యుద్ధంగా మార్చేలా పాక్ తనకుతాను రంగంలోకి దిగింది. ఓ రకగా భారత్ ఈ అవకాశాన్ని వినియోగించు కుని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను పూర్తిగా మట్టుబెట్టాలి. అప్పుడే దానికి బుద్ధి వస్తుంది. ఉగ్రవాద చర్యలకు భవిష్యత్‌లో పాక్ అండగా నివకుండా ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలి. ఎంత వారించినా.. వద్దన్నా.. కయ్యానికి కాలు దువ్వినటువంటి పాకిస్తాన్ కు ఇప్పుడు చుక్కలు కనబడుతున్నాయి. యుద్ధమంటే ఆషామాషీ కాదని గతంలో అనుభవాలు ఉన్నా...మళ్లీ కాలు దువ్వింది. దీంతో భారత్ దాడులకు పాక్ కకావికలమవుతోంది. భారత్ ప్రతిదాడులతో పాకిస్తాన్ అల్లకల్లోలం గా మారింది. భారత్ దాడులతో పొరుగుదేశం పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. ప్రధాని సహా కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. భారత్ మెరుపుదాడులతో పాకిస్తాన్ ఆర్మీ క్యాంపుల్లో భయం నెలకొంది. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు మద్దతు కరువైంది. వద్దని ఎంత వారించినా పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వింది. భారత్ సైన్యం దాడులతో పాకిస్తాన్ ఖంగుతింటోంది. ఈ క్రమంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలే ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి పాకిస్తాన్‌లో కనిపిస్తోంది. సరిహద్దుల వద్ద ఉల్లంఘనలకు పాల్పడుతూ గురువారం రాత్రి పాక్ జరిపిన దాడులకు భారత సైన్యం గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని 15 నగరాల్లో ఉన్న సైనిక స్థావరాలపై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో పెద్దఎత్తున దాడి చేసింది. ఆ దాడుల్ని సమర్థంగా అడ్డుకున్నామని భారత రక్షణ శాఖ ప్రకటించింది. ప్రతిగా లాహోర్ సహా పాక్ చెందిన 9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ సైన్యం భీకర దాడులు చేసింది. దాంతో మరింత రెచ్చిపోయిన పాక్ డ్రోన్లు, రాకెట్లతో సరిహద్దుల్లో దాడులకు పాల్పడింది. అయితే భారత్ సైన్యం వాటిని గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసింది. అలాంటి అధునాతనమైన సిస్టమ్ భారత్‌కు అందుబాటులో ఉంది. కాగా పహల్గాం దుర్ఘటన అనంతరం భారత సరిహద్దులో సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు బలోచిస్థాన్‌లో మరో ఎదురుదెబ్బ తగిలింది. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఏకంగా పాక్ సైన్యంపై విరుచుకుపడింది. బీఎల్‌ఏకు చెందిన 'డెత్ స్క్వాడ్' కలత్ జిల్లాలోని మంగోచెర్ నగరాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలను కూడా తన కంట్రోల్‌లో ఉంచుకుంది. బలోచ్ తిరుగుబాటుదార్లు ఆర్మీ క్యాంపుపై దాడి చేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పాక్ తన సైన్యాన్ని భారత్ సరిహద్దుకు తరలిస్తున్న తరుణంలో బలూచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్న పాకిస్థాన్ తమ దేశంలో టెర్రరిస్టులు లేరని ఇంతకాలంగా బుకాయిస్తోంది. ఈ నేపథ్యంలో యూకేలోని ఇండియా హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి ప్రపంచ దేశాల ముందు కీలక ఆధారాలు తీసుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని టెర్రరిస్టు క్యాంపుల మీద భారత్ జరిపిన దాడుల్లో జైషే ఉగ్రవాది అబ్దుల్ రౌఫ్ అజహర్ చనిపోయాడు. దీంతో అతడితో పాటు- ఇతర టెర్రరిస్టుల అంత్యక్రియలకు అక్కడి ఆర్మీ, సర్కారు అధికారులు హాజరై, నివాళులు అర్పిస్తున్న ఫొటోలను యూకే మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ఇందులో టెర్రరిస్టుల శవపేటికపై పాక్ జెండాలు కప్పి ఉన్నాయి. దీని ద్వారా ఉగ్రదాదుల వెనుక ఎవరు ఉన్నారు, వాళ్లకు ఇన్నాళ్లూ అండగా ఉంటోంది ఎవరనేది ప్రపంచానికి స్పష్టం చేశారు. టెర్రరిస్టుల వెనుక పాకిస్థాన్ ఉందనే దానికి ఇంతకుమించి మరో ఆధారం మరోటి ఉండదు. దీంతో ప్రపంచం ముందు అడ్డంగా బుక్కయింది.. ఇప్పుడు పాక్ మొహం ఎక్కడ పెట్టుకుంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలను సయితం విరాళా అడుక్కునే పరిస్థితికి పాకిస్తాన్ దిగజారింది. అప్పుల కోసం అంతర్జాతీయ సంస్థలను అర్థిస్తోంది. ఇటు ప్రపంచ బ్యాంకుకు ట్యాగ్ చేయాలంటూ పాక్ పౌరులకు ప్రభుత్వం విజ్ఞప్తులు చేసే పరిస్థితి నెలకొంది.

ఉత్తేజిత దినపత్రిక

# ఎడిటర్ ఇంటి పై దాడి హేయమైనా చర్య

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల: మే 9 శుక్రవారం
నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే పత్రిక సంస్థల ఎడిటర్ ఇళ్లపై ఎలాంటి సమాచారం లేకుండా కనీసం నోటీసులు జారీ చేయకుండా సోదాలు చేయడం హేయమైనా చర్య అని గోనెగండ్ల జర్నలిస్టులు అక్బర్ వలి, గౌస్ మొద్దీన్ తెలిపారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి ఇంటి పై పోలీసులు సోదాలు చేయడం నిరసిస్తూ శుక్రవారం గోనెగండ్ల జర్నలిస్టులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిరసన తెలియజేసి తహసీల్దార్ కుమార స్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి అక్రమాలను వెలుగు లోకి తీయడంతో పాటు ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రక్రియలో భాగా స్వాములు అవుతున్న పత్రిక రంగంపై దాడి చేయడం ప్రజాస్వామానికి గొడ్డలి పెట్టినట్టుగా భావిస్తున్నామన్నారు. సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను వెలుగు లోకి తీసుకువస్తుండడంతో పత్రిక ల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. సాక్షి ఎడిటర్ కు సర్చ్ వరంటీ చూపియకుండా పోలీసులు దౌర్జ్యనంగా ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం భయాందోళనకు గురిచేస్తుందన్నారు. భవిష్యత్తులో మొత్తం మీడియాపై ఇవే దాడులు , ఇవే ఆంక్షలు ,ఇలాంటి బెదిరింపు కొనసాగే పరిస్థితి ఉందని పేర్కొన్నారు . ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం అయిన మీడియా పరిరక్షణకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గోనెగండ్ల జర్నలిస్టులు కరుణాకర్, ఈశ్వర్, కిరణ్ కుమార్, షఫీ, వీర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గ గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామంలో కడివెల్ల నబి గారి ఉరుసు విందులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





గోనెగండ్ల మే 9 శుక్రవారం ఉరుసు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ అనంతరం శ్రీశ్రీశ్రీ సద్గురు మహాత్మా బడే సాహెబ్ తాత స్వాముల వారి దర్గాను దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే గారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు ఉన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ కోతలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ మే 9**

సి.బెళగల్ మండల పరిధిలోని అన్ని 33/11 కె.వి సబ్ స్టేషన్లలో సాధారణ మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా శనివారం సి.బెళగల్ మండల వ్యాప్తంగా విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏ.ఈ సుకుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. కావున రైతులు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నామని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రొఫెసర్ N.T.K నాయక్‌ను తక్షణమే విధుల నుండి తొలగించాలి.

**రాయలసీమ ఉత్తేజిత ప్రతినిధి**



విద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ప్రొఫెసర్ రెక్టారు %N.T.K% నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి-కుల-ప్రజా-మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు శేషఫణి, పట్నం రాజేశ్వరి, నక్కలమిట్ట శ్రీనివాసులు, ఖధీరుల్లా, సీమకృష్ణ, వెంపేంట రాంబాబు,భరత్ కుమార్ ఆచారి,నంది విజయలక్ష్మీ , పెరుగు శివకృష్ణ, కరుణాకర్, నాగభూషణం లు డిమాండ్ చేస్తూ వైస్ ఛాన్సలర్ డాక్టరు వెంకట బసవరావు మరియు రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యాలయ కేంద్రంగా కాకుండా అక్రమార్కులకు అవినీతిపరులకు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారడం బాధాకరం అని వారు తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికంగా నిలిచిన రాయలసీమ విశ్వవిద్యాలయం అభివృద్ధికి నోచుకోక పోవడం శోచనీయమని వారు అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ గా పనిచేసి ప్రస్తుతం రెక్టారుగా పనిచేస్తున్న N.T.K నాయక్ అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా, రోస్టర్ అమలు చేయకుండా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగాల భర్తీ చేసుకుని తనకంటూ ఒక కోటరీ ఏర్పాటు చేసుకుని నియంతలా యూనివర్సిటీలో చలామణీ అవుతున్నాడని వారు తెలిపారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తు తనకు తిరుగు లేకుండా చేసుకున్నాడని వారు అన్నారు. ప్రొఫెసర్ N.T.Kనాయక్ పై C.B.CID వారు మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారు విచారణ జరిపి అవినీతికి పాల్పడినది వాస్తవమని ఉన్నత విద్యా మండలి వారికి నివేదిక అందజేస్తూ చర్యలకు సిఫారసు చేశారు.ఉన్నత విద్యా మండలి వారు N.T.K నాయక్ అవినీతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం N.T.K నాయక్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని అడిషనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ పోలీసు వారికి ఎండార్స్మెంట్ పంపించడం జరిగింది అని వారు తెలిపారు.అయితే గత ప్రభుత్వ అండతో N.T.K నాయక్ అన్నీ తొక్కి పెట్టించు కున్నాడు కానీ యూనివర్సిటీ పాలకమండలి N.T.K నాయక్ కు రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేసి అడ్మినిస్ట్రేషన్ పరంగా,ఆర్థికపరంగా ఏలాంటి అధికారి పదవులు లేకుండా ప్రొఫెసర్ గా (రెక్టారు) మాత్రమే అవకాశం ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు తీర్మానం చేశారని వారు అన్నారు. N.T.K నాయక్ అవినీతి అంతా ఇంతా కాదు కొన్ని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని, యూనివర్సిటీ భూములు సుమారు 150 ఎకరాలు కూడా గత ప్రభుత్వ రాజకీయ నాయకులకు అప్పనంగా కట్టబెట్టారని వారు తెలిపారు. N.T.Kనాయక్ చేసిన అవినీతి అక్రమాల పై చర్యలు చేపట్టాలని లేని పక్షంలో యూనివర్సిటీ ముందు ప్రజా కుల సంఘాలు పోరాటం చేయాల్సి వస్తుందని వారు తెలుపుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం ఉద్యోగులతో కలిసి ఉపకులపతి గారికి, రిజిస్ట్రార్ గారికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.

## వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,మే 09**



వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వర్చువల్ విధానంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు , భాను ప్రకాష్ రెడ్డి,కిరణ్మయి సంబంధిత మండలాల తాహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ , సంబంధిత అధికారులతో కలిసి వైజాగ్ చెన్నైఇండస్ట్రియల్ కారిడార్, ఏపీఐఐసీ అభివృద్ధి పనులలో భాగమైన పలు ఇండస్ట్రియల్ కారిడార్ కు సంబంధించిన భూసేకరణ,సి బి ఐ సి, వి సి. ఐ సి, భూములు, ఏ డి బి రోడ్లు తదితర పనులు,వాటర్ పైపు లైన్లు, రోడ్లు తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, ఏపీఐఐసీ , ఆర్ అండ్ బి శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్కు అభివృద్ధి పనులకు సంబంధించిన సంబంధించి నాయుడుపేట, మేనకూరు మండలాలకు సంబంధించిన గ్రామాలలో భూ సేకరణ పెండింగ్, రోడ్లు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శివకుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మధుసూదన్ రావు, సంబంధిత మండలాల తాసిల్దారు , తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

**20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి - సిఐటియు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు మే 9 శుక్రవారం సమ్మె నోటీసులు అందజేస్తున్న సిఐటియు నాయకులు
మెప్మా లో పనిచేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం ఇవ్వాలని ఆర్పీల సంఘం కన్వీనర్ బి సునీత, సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు డిమాండ్ చేశారు. శుక్రవారం మెప్మా అధికారి సిఐటియు ఆధ్వర్యంలో మెప్మా అధికారికి సమ్మె నోటీసు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరం నుండి పొదుపు సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తూ అభివృద్ధి చేస్తున్నారని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో కీలక పాత్ర వహిస్తున్న ఆర్పీలకు కేవలం 8000 మాత్రమే ఇస్తున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు పెరుగుదల వల్ల కుటుంబం జీవన ప్రమాణాలు మెరుగుపడడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు గత ప్రభుత్వం ఐదు సంవత్సరములు ఆర్పీల చేత శ్రమదోపిడి చేయించారని అన్నారు కూటమి ప్రభుత్వం ఆర్పీల సేవల గుర్తించి కనీస వేతనం 26000 నిర్ణయించాలని అదేవిధంగా ప్రస్తుత పద్ధతి గ్రేడింగ్ విధానమును తక్షణమే రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్పీలకు ప్రస్తుత వేతనం పదివేల రూపాయలు ఆర్పీల అకౌంట్లోనే వేయాలని చనిపోయిన ఆర్పి కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్ క్రేసి ఇవ్వాలని అర్హులైన ఆర్పీలను సీసీలుగా గుర్తించాలని 2019 నుండి రిజిస్టర్ అయిన ఆర్పీల లాగిన్స్ తక్షణమే ఓపెన్ చేయించాలని గత నెలలో ప్రభుత్వం మెప్మా జి ఎం ఎం గారు ఇచ్చిన హామీల మేరకు మొబైల్స్ సిమ్ కార్డ్స్ అదేవిధంగా రీఛార్జి సౌకర్యాలు కల్పించాలని ఆర్పి లకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల చట్టాలను కేంద్ర ప్రభుత్వం కేవలం నాలుగు లేబర్ చట్టాలుగా మార్చి కార్మికుల హక్కులు నీరుగార్చే విధంగా ప్రయత్నం చేస్తుందని ప్రయత్నం చేస్తుందని అందువల్ల మే 20న దేశవ్యాప్త కార్మికులు హక్కుల కోసం చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఆర్పీలకు సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఆర్పీల సంఘం నాయకులు పద్మ సావిత్రి గంగమ్మ ఆర్ పి లు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ కోతలు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ మే 9**



సి.బెళగల్ మండల పరిధిలోని అన్ని 33/11 కె.వి సబ్ స్టేషన్లలో సాధారణ మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా శనివారం సి.బెళగల్ మండల వ్యాప్తంగా విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏ.ఈ సుకుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. కావున రైతులు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నామని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిరంతరం ఉండాలి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మే 09.**



గంగ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. 12 వ తేదీ సాయంత్రం నుండి 14 వ తేదీ ఉదయం వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు అందరూ ప్రశాంతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్ళాలని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా వాహనాలు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డీఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజి, తదితరులు ఉన్నారు.





## సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిరంతరం ఉండాలి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మే 09.**

గంగ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. 12 వ తేదీ సాయంత్రం నుండి 14 వ తేదీ ఉదయం వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు అందరూ ప్రశాంతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్ళాలని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా వాహనాలు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డీఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజి, తదితరులు ఉన్నారు.

## (గ్రీవెన్స్ మీట్) కార్యక్రమం



09-05-2025 తేదీన ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ మీట్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి వివరించారు. ముఖ్యంగా భూ వివాదాలు, నర్సింగ్ సిబ్బంది నియామక సమస్యలు, వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపన వంటి అంశాలపై మొత్తం 15 అర్జీలు అందగా, వాటన్నింటిని సంబంధిత శాఖాధికారులకు పంపిస్తూ, వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశమై, గ్రామ మరియు వార్డు స్థాయిలో సంస్థాగత కమిటీ ఎన్నికల ప్రాధాన్యతపై చర్చ జరిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి కార్యకర్తకు కార్డు నిర్ధారితంగా అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గారు ఆదేశించారు.ఎమ్మెల్యే గారితో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# ఒక్క ఆసనం.. 5 లాభాలు..







యోగా, ప్రాణాయామం రెండు కూడా శరీరం, మనస్సుని బాగు చేస్తాయి. ఒత్తిడిని తగ్గించడమే కాకుండా అలసటని దూరం చేస్తాయి. అంతేకాదు, రెగ్యులర్‌గా చేస్తే చాలా సమస్యలు దూరమవుతాయి. అందులో మకరాసనం ఒకటి. మరి మకరాసనం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

మకరాసనం.. మకరాసనం.. దీనినే క్రొకడైల్ పోజ్ అంటారు. ఇది చేయడం కూడా చాలా ఈజీ. దీనిని చేయడం వల్ల శరీరంలో ఒత్తిడి తగ్గుతుంది. శరీర పనితీరు మెరుగ్గా ఉంటుంది. దీనిని చేయడం వల్ల పిరుదులు, వీపు, కాళ్ళు, చేతుల కండరాలని సాగదీయడానికి బలంగా చేయడానికి సాయపడుతుంది. ఆస్తమాకి మందుగా.. మకరాసనం చేయడం వల్ల శ్వాస సమస్యలు దూరమవుతాయి. తేలిగ్గా ఊపిరితిత్తుల ద్వారా గాలి పీల్చుకోవచ్చు. దీని వల్ల ఆస్తమా వంటి సమస్యలు దూరమైపోతాయి. హాయిగా గాలిపీల్చిన ఫీలింగ్ వస్తుంది. ఈ. మకరాసనం చేస్తే శరీరం బలంగా మారుతుంద. రక్తప్రసరణ మెరుగవుతుంది. ముఖ్యంగా, వేళ్ళు, కాళ్ళకి రక్తసరఫరా మెరుగ్గా ఉంటుంది. దీంతో బాడీ హెల్దీగా మారుతుంది. మకరాసనం చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా అవుతుంది. మకరాసనం చేసినప్పుడు కడుపు, లోయర్ బ్యాక్‌పై ఒత్తిడి ఏర్పడి జీర్ణక్రియ మెరుగ్గా మారతుంది. ఈ ఆసనం రెగ్యులర్‌గా చేస్తే ఒత్తిడి తగ్గుతుంది. మనస్సు తేలిగ్గా మారుతుంది. రిలాక్స్ అయి ప్రశాంతంగా ఉంటుంది. దీంతో నిద్రలేమి సమస్యలు కూడా దూరమవుతాయి. వెన్నెముకకి..ఈ మకరాసనం సయాటిక, వీపు భాగంలోని డిస్క్‌లు జారిపోవడం, నడుము నొప్పి నుండి రిలాక్స్ అవ్వడానికి హెల్ప్ అవుతుంది. ఈ ఆసనాన్ని రెగ్యులర్‌గా చేస్తే వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ మకరాసనం వెన్నెముక నరాలని హెల్దీగా చేస్తుంది. ముందుగా నేలపై బోర్లా పడుకోండి. ఇప్పుడు చేతులు చాచి గడ్డంకిందకి తీసుకురండి. పాదాలను కొద్దిగా వెడల్పుగా పెట్టండి. కుడి అరచేతితో ఎడమ భుజాన్ని, ఎడమ అరచేతితో కుడి భుజాన్ని పట్టుకోండి. నెమ్మదిగా తలపైకి లేపి ఉండండి. తలకిందకి పెట్టి కాసేపు రిలాక్స్ అవ్వండి. గర్భిణీలు ఈ ఆసనం చేయకూడదు. మెడ, వెన్నెముక సమస్యలు ఉన్నవారు ముందుగా డాక్టర్‌ని సంప్రదించి ఈ ఆసనం చేయాలి. వెన్నెముక, ఎముకలకి సంబంధించి ఏదైనా సర్జరీ జరిగినవారు ఈ ఆసనం చేయకపోవడమే మంచిది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# బాస్మతి బియ్యం ఆరోగ్యానికి మంచిదేనా..



బాస్మతి బియ్యం.. చాలా మంది వీటితో బిర్యానీ, పలావ్ చేస్తుంటారు. ఈ బియ్యం తినడం మంచిదేనా తెలుసుకోండి.

ఏదైనా స్పెషల్‌గా తినాలంటే చాలా మంది బిర్యానీ, పలావ్ తింటారు. ఇవి నార్మల్ బియ్యం కంటే సన్నగా, పొడుగ్గా ఉంటుంది. అయితే, ఈ బియ్యంలో ఎక్కువగా డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బియ్యంలో ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటాయి. బాస్మతి రైస్‌లో తక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. 50, 58 మధ్య గ్లైసెమిక్ లెవల్స్‌తో బాస్మతి బియ్యం తక్కువ నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచిక ఆహారం. బాస్మతి బియ్యంలో ఎక్కువ స్థాయిలో ఫైబర్ ఉంటుంది. డైటరీ ఫైబర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించొచ్చు.

చర్మం, జుట్టుకి.. బాస్మతి బియ్యంలో ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుని ప్రోత్సహించే పోషకాలు ఉన్నాయి. ఇందులోని బి విటమిన్స్, జింక్ మెరిసే చర్మం, ఆరోగ్యకరమైన జుట్టుకి హెల్ప్ చేస్తుంది.



గుండె ఆరోగ్యం.. బాస్మతి బియ్యంలో సహజంగా సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయనాళ పనితీరుకు దోహదం చేసే కార్డియో ప్రొటెక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్స్.. బాస్మతి రైస్‌లో విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి బాడీలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. కణాలను రక్షించడంలో, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని యాంటీ ఆక్సిడెంట్స్ కీ రోల్ పోషిస్తాయి.

జీర్ణక్రియకి మంచిది.. బాస్మతి బియ్యంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రేగు కదలికలని ప్రోత్సహించి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది శరీరం నుండి వ్యర్థాలను జీర్ణం చేసి తొలగించడానికి, ముఖ్య పోషకాలను పొందడానికి హెల్ప్ చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయి.

బరువు తగ్గడం.. బరువు తగ్గడంలో బాస్మతి బియ్యం హెల్ప్ చస్తాయి. బాస్మతి రైస్‌లోని ఫైబర్ బాడీలో నెమ్మదిగా కలిసిపోతుంది. దీంతో ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. రోజంతా తక్కువ తినడానికి హెల్ప్ చేస్తుంది. బాస్మతి బియ్యంలో తక్కువ కేలరీలు ఉంటాయి. కాబట్టి, బరువు తగ్గాలని ట్రై చేస్తే బాస్మతి రైస్ బెస్ట్ ఆప్షన్.

అలర్జీలు ఉండవు.. బాస్మతి బియ్యం తింటే ఎలాంటి అలర్జీలు ఉండవు. అలర్జీ ప్రతిచర్యలకు కారణమయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది. కాబట్టి, ఎలాంటి ఇబ్బంది లేకుండా తినొచ్చు. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.



# బ్లాక్‌హెడ్స్ తగ్గాలంటే.. బొప్పాయితో ఇలా ..!



చాలామంది అమ్మాయిలు ఎదుర్కొనే సమస్యల్లో బ్లాక్ హెడ్స్ ఒకటి. ఎక్కువగా ముక్కు, గడ్డం దగ్గర, ఛాతీ భాగాలపై బ్లాక్‌హెడ్స్ వస్తూ ఉంటాయి. కాలుష్యం, ఒత్తిడి వంటి కారణాల వల్ల బ్లాక్‌హెడ్స్ ఏర్పడుతుంటాయి. బ్లాడ్‌హెడ్స్‌నూ దూరం చేసుకోవడానికి చాలా మంది ట్రీట్మెంట్స్ తీసుకుంటారు, క్లినిక్‌లకు, సెలూన్‌లకు వెళుతుంటారు. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడానికి కొన్ని సహజమైన మార్గాలు సహాయపడతాయి. ఇంట్లోనే ఎలాంటి ఖర్చు లేకుండా.. ఈ సమస్యను పరిష్కరించవచ్చు.







ముల్తానీ మట్టి, కమల తొక్క.. ముల్తానీ మట్టి, కమల తొక్క పొడిని రోజ్ వాటర్‌తో కలిపి మిశ్రమంలా తయారు చేయండి. దీనితో సున్నితంగా ప్రభావిత ప్రాంతం వద్ద స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 5 నుంచి 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ముఖం చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోండి. ముల్తానీ మట్టి చర్మంలోని అధిక నూనెను పీల్చుకుంటుంది, కమల తొక్కల్లోని విటమిన్ సి. వారానికి రెండు సార్లు చేస్తే.. బ్లాక్‌హెడ్స్ మాయం అవుతాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా చేస్తాయి, చర్మాన్ని మృదువుగా మారుస్తాయి.

చక్కెర - బాదం నూనె.. అర కప్పు చక్కెరలో రెండు చెంచాల బాదం నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మానికి పట్టించి పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. వారంలో రెండుసార్లు ఇలా చేస్తే మంచి రిజల్ట్ ఉంటాయి.

తేనె-ఉప్పు.. తేనె, ఉప్పు, నిమ్మరసం మిక్స్ చేసి ముఖంపై స్క్రబ్ చేయాలి. దీన్ని 5 నిమిషాల పాటు ఆరనివ్వండి. నిమ్మరసం మోముపై మురికిని తొలగిస్తే ఉప్పు స్క్రబ్‌లా పనిచేస్తుంది. తేనె చర్మానికి పోషణనిచ్చి మెరిపిస్తుంది. అయిదు నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. వారంలో రెండుమూడుసార్లు చేస్తే సరి. బొప్పాయితో.. బాగా పండిన బొప్పాయి తీసుకొని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. అందులో పావుస్పూను శెనగపిండి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట అప్లై చేసి 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చొప్పున క్రమం తప్పకుండా చేయడం వల్ల బ్లాక్‌హెడ్స్ తొలగుతాయి. పచ్చిపాలు కొద్దిగా తీసుకొని వాటితో బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఈవిధంగా రోజూ క్రమం తప్పకుండా చేస్తే బ్లాక్‌హెడ్స్ తగ్గుముఖం పడతాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చికెన్‌ని ఈజీగా చిన్న ముక్కలుగా చేయాలంటే ఇలా చేయండి..







చాలా మందికి వంట చేయడమంటే ఇష్టం. కొందరికీ వంట చేయడం ఇష్టమే. కానీ, త్వరగా అయిపోవాలి. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్‌లో దేనికి టైమ్ ఉండదు. అందరిని అందుకునేలా ఉండాలంటే త్వరత్వరగా అన్ని పనులు చేసుకోవాలి. అందులో వంట కూడా ఒకటి. మరి అందుకోసం కొన్ని టిప్స్ పాటించాలి. అలాంటి టిప్స్ గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.





ఉల్లిపాయలు కట్ చేసినప్పుడు.. అదే విధంగా, ప్రతి ఒక్కరు కూడా ఉల్లిపాయలు వాడుతుంటారు. వీటిని కట్ చేయడం, పొట్టు తీయడం కష్టంగా ఉంటుంది. అలా అనిపించినప్పుడు ఉల్లిపాయ మొదలు చివర కట్ చేసి కాసేపు గోరువెచ్చని నీటిలో వేయండి. ఆ తర్వాత కట్ చేయండి. పొట్టు ఈజీగా వస్తుంది. కట్ చేసినప్పుడు నీరు రాదు. కొత్తిమీరని తీయడం.. కొత్తిమీరని చాలా మంది వంటల్లో వాడుతుంటారు. అయితే, దీనిని కట్ చేయడం, ఆకులు తీయడం కష్టంగా ఉంటుంది. దీనికోసం ఓ చిల్లుల గిన్నె తీసుకుని అందులో కొత్తిమీర కాడని పెట్టి లాగండి. కిందకి కాడ వస్తుంది. ఆకులు గిన్నెలో ఉండిపోతాయి. గుడ్లు ఉడికిన తర్వాత వాటి పొట్టు తీయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, దీనిని ఈజీగా తీయాలంటే కొన్ని ఐస్ క్యూబ్స్ కలిపిన నీటిలో వేయండి. రెండు, మూడు నిమిషాల తర్వాత ఈ గుడ్డు పెంకులు ఈజీగా వచ్చేస్తాయి. చికెన్ బ్రెస్ట్ ఉడికించేందుకు.. చాలా మంది చికెన్ బ్రెస్ట్‌ని ఫ్రిజ్‌లో పెడతారు. దానిని కాసేపు పక్కన పెడుతుంటారు. కానీ, దానిని చల్లగా ఉన్నప్పుడే ముక్కలుముక్కలుగా కట్ చేయండి. దీనిని ఇలా వండితే త్వరగా ఉడుకుతుంది. హ్యాపీగా ఇలా వండుకోవచ్చు. చిన్న చిన్నవే.. ఇలాంటి చిన్నచిన్న చిట్కాలు పాటించడం వల్ల త్వరగా పనులు అవుతాయి. వంట చేయాలన్నా ఇబ్బందిగా అనిపించదు. హ్యాపీగా వంట చేసుకోవచ్చు.

# పౌడర్‌తో స్నానం చేస్తే

స్నానం చేయడానికి చాలా మంది సబ్బుని వాడతారు. అయితే, ఈ సబ్బుల్లో కెమికల్స్ కలుస్తాయి. అలా కాకుండా ఇంట్లోనే నేచురల్‌గా సబ్బుని తయారు చేసి వాడితే మంచి రిజల్ట్ ఉంటాయి. ఇందుకోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. కొన్ని వస్తువులు అవసరమవుతాయి. అన్నీ కూడా ఇంట్లో దొరికేవే. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం.

ముందు నుంచి పెసలతో చాలా మంది సున్నిపిండి తయారు చేసేవారు. కానీ, రాను రాను దీనిని వాడడం మరిచిపోయారు. అయితే, ఇప్పుడు, ఈ బాత్ పౌడర్‌కి ముఖ్యంగా కావాల్సింది పెసలు. వీటిని బాగా ఫ్రై చేయాలి. చల్లారక వీటిని పొడిలా చేయాలి. కొద్దిగా రవ్వలా మిక్సీ పట్టండి.

తర్వాత ఓట్స్ కూడా తీసుకోండి. వీటిన బాగా రోస్ట్ చేయండి..చల్లారిన తర్వాత వీటిని కూడా పొడిలా చేయాలి. అయితే, ఇవి ఫ్లేవర్ లేని ప్లెయిన్ ఓట్స్ తీసుకోవాలి. వీటిని వాడడం వల్ల స్కిన్ మృదువుగా మారుతుంది.







ఇప్పుడు అందులో కొద్దిగా రోజ్ వాటర్ పౌడర్ కలపాలి. దీనిని మీరు ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. గులాబీ పూలని తీసుకుని వాటిని నీడలోనే ఆరబెట్టి పొడి చేయండి. ఇది కష్టమనుకుంటే ఆన్‌లైన్‌లో నేచురల్ పౌడర్ తీసుకోండి.

ఇప్పుడు రోజ్ వాటర్ తీసుకోండి. ఈ రోజ్ వాటర్‌ని కూడా మీరే తయారు చేసుకోవచ్చు. అయితే, ఈ రోజ్ వాటర్ తీసుకోండి.

ఇది ఎలాంటి వాసన లేకుండా ఉంటుందని ఫీల్ అవ్వొద్దు. ఇందులో కలిపేవన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి. కాబట్టి, చక్కని స్మెల్ ఉంటుంది. ఇందులో జాస్మిన్ ఆయిల్ కూడా యాడ్ చేయొచ్చు.

ఉసిరి పొడిని కూడా వాడొచ్చు. ఇది చక్కని స్క్రబ్‌లా పనిచేస్తుంది. కాబట్టి కొద్దిగా ఉసిరిపొడి తీసుకోండి. ఇది గనుక ఆన్‌లైన్‌లో తీసుకుంటే నేచురల్‌ది తీసుకోవాలి.

ఇప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా పెసల పిండి, ఓట్స్ పౌడర్, జాస్మిన్ ఆయిల్, ఉసిరిపొడి, రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి. దీనిని స్నానం చేసేటప్పుడు సబ్బులా వాడుకోవచ్చు. అయితే, ఆయిల్స్, రోజ్ వాటర్ కలిపిన స్క్రబ్‌ని ఫ్రిజ్‌లో పెడితే వారం మూడు నెలల వరకూ నిల్వ ఉంటుంది. అయితే, ఆయిల్స్ కలపని పొడిని 4 నుంచి 5 నెలల వరకూ వాడుకోవచ్చు.

# ఈ హెర్బ్‌తో ఇమ్యూనిటీ పెరుగుతుంది..!



రోజ్మేరీ.. సువాసనతో కూడిన అద్భుతమైన మూలిక, దీన్ని తరచుగా వంటకాలు, ఔషధాల్లో ఉపయోగిస్తుంటారు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా దీని ఆదారణ పెరుగుతోంది. రోజ్మేరీలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. రోజ్మేరీ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుందని, జ్ఞాపకశక్తని, ఏకాగ్రతను పెంచుతుందని యాంటీఇన్ఫ్లమేటరీ, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. రోజ్మేరీని మన డైట్‌లో చేర్చుకుంటే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చో ఈ స్టోరీలో చూద్దాం.?



అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. అభిజ్ఞా పనితీరు మెరుగుపరుస్తుంది.. రోజ్మేరీ జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు గుర్తించాయి. ఇది వయస్సు-సంబంధిత అభిజ్ఞా క్షీణత ఉన్న విద్యార్థులకు, వ్యక్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి. గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి రోజ్మేరీ తోడ్పడుతుంది. రోజ్మేరీ సాంప్రదాయకంగా జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి ఎక్కువగా వాడుతుంటారు. మీ డైట్‌లో రోజ్మేరీ చేర్చుకుంటే కడుపులో మంట, నొప్పి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు పరిష్కారం అవుతాయి. రోజ్మేరీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి కాపాడుతుంది. శ్వాసకోశను ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీలోని ముఖ్యమైన నూనెలు ఎక్స్‌పెక్టరెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దగ్గు, జలుబు, శ్వాసకోశంలో శ్లేష్మాన్ని వదిలిచడానికి, రద్దీని తగ్గించడానికి తోడ్పడతాయి. రోజ్మేరీలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇది బ్యాక్టీరియాతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్లు నిరోధించడానికి తోడ్పడుతుంది.


రోజ్మేరీ అద్భుతమైన సువాసన.. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. రోజ్మెరీ టీ తీసుకున్నా, వంటలో చేర్చుకున్నా.. ఆందోళన, నిరాశ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది.

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. రోజ్మేరీ ఆయిల్‌లో యాంటీమైక్రోబయల్, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తోడ్పడతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి.

రోజ్మేరీని మీ ఆహారంలో చేర్చుకుంటే.. కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ముప్పు తగ్గుతుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా.. పెద్దప్రేగు, రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్లలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి సహాయపడుతుంది. అయితే, ఈ ప్రభావాలను నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.



# ఏ ఫంక్షన్‌కైనా బావుంటాయ్



మనం ఎన్నో పండుగలు చేసుకుంటాం. ప్రతి సారి ఒకే హెయిర్ స్టైల్ అంటే బోర్ కొడుతుంది. కాబట్టి, ఒక్కోసారి ఒక్కో హెయిర్ స్టైల్ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. అలాంటి హెయిర్ స్టైల్స్ గురించి తెలుసుకుందాం. జుట్టు మధ్యలో పాపిడి తీయండి. మొత్తం హెయిర్‌ని వెనక్కి తీసి రబ్బర్ బ్యాండ్‌తో టైట్ చేయాలి. రబ్బర్ వేసిన మొత్తం జుట్టుని రబ్బర్ బ్యాండ్ చుట్టూ తిప్పి కొప్పులా చేయాలి. ఈ కొప్పుని పూలు, అందమైన స్టోన్స్‌తో అలంకరించండి. అమ్మాయిలు చక్కగా క్యూట్‌గా కనిపించేందుకు ఈ హెయిర్ స్టైల్ కూడా బావుంటుంది. దీని కోసం జుట్టుని మధ్యలోకి పాపిట తీసి వదిలేసి ఒక్కోవైపు నుంచి తిప్పుతూ వెనక్కి తీసుకురావాలి. ఇలా వెనక్కి వచ్చిన తర్వాత అక్కడ పిన్స్ పెట్టి వదిలేయాలి. ఇది ఎలాంటి వారికైనా అందంగా కనిపిస్తుంది. సాధారణంగా అందరూ జడని బిగుతుగా అల్లుతారు. కానీ, ఇప్పుడు చెప్పే హెయిర్ స్టైల్‌ని వదులుగా అల్లి పూలతో, పూసలతో అలంకరిస్తే జడ అందంగా కనిపిస్తుంది. ఇలా చేస్తే ఏ ఫంక్షన్‌లో అయినా బావుంటుంది. ఇది చాలా ఈజీగా వేసుకోవచ్చు. టైమ్ లేనప్పుడు దీనిని ట్రై చేయొచ్చు. ఈ హెయిర్ స్టైల్ సింపుల్‌గా ఉండడమే కాకుండా ఇబ్బంది లేకుండా ఉంటుంది. మొత్తం జుట్టుని పక్కకి దువ్వుకుని రబ్బరు బ్యాండ్ వేయాలి. రెగ్యులర్ పోనీ కంటే ఈ సైడ్ పోనిటెయిల్ చూడడానికి చాలా చక్కగా ఉంటుంది. వీటితో మీ ఫెస్టివ్ లుక్ వచ్చేస్తుంది. వీటిని మీరు కాలేజ్‌లో ఫంక్షన్స్, స్పెషల్ అకేషన్స్, పండుగలు ఇలాంటి స్పెషల్ పార్టీస్‌లో తళక్కున మెరిసిపోవచ్చు.

# తిరుమలలో ఇక ఆ వంటకాలు బంద్..



**తిరుమల:** తిరుమలకు వచ్చే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని.. వంటకాలు చేయాలని.. కొండపై ఉండే హోటల్ యజమానులకు టీటీడీ సూచించింది. దేశంలోని చాలా రాష్ట్రాల నుంచి శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు.. ఆయా రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలు అందించాలని హితవు పలికింది. హోటల్‌లలో పరిశుభ్రత పాటించాలని.. ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపింది. భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని భక్తిశ్రద్ధలతో అందించాలని పేర్కొంది. ఈ సందర్భంగా తిరుమలలోని హోటల్ యజమానులకు కీలక ఆదేశాలు జారీ చేసింది.

వివిధ రాష్ట్రాల సాంప్రదాయ వంటకాలను అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి.. తిరుమల కొండపై ఉన్న హోటల్ నిర్వాహకులకు సూచించారు. గురువారం తిరుమలలోని ఆస్థాన మండపంలో హోటళ్ల నిర్వాహకులు, స్థానికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే తిరుమల కొండపై ఉన్న హోటళ్లలో పరిశుభ్రత, నిర్వహణ లోపం లేకుండా చూడాలని కోరారు. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలని సూచించారు. తిరుమల యాత్ర భక్తులకు ఒక మంచి అనుభూతిని కలిగించాలని పేర్కొన్నారు. హోటల్ నిర్వాహకులు చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల భక్తులు అసంతృప్తి చెందుతున్నారని టీటీడీ అదనపు ఈవో గుర్తు చేశారు. ఈ సందర్భంగా.. తిరుమలలోని హోటళ్ల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని.. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్ వెంకయ్య చౌదరీ ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ ఆరోగ్య విభాగం అందించే చెక్ లిస్ట్‌ను నిత్యం పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు టీటీడీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. తిరుమలలో అన్నప్రసాద భవనంతో పాటు 33 కౌంటర్లలో టీటీడీ నాణ్యమైన భోజనం అందిస్తోందని టీటీడీ అదనపు ఈవో తెలిపారు.

శ్రీవారి సన్నిధిలోని హోటళ్ల యజమానులు కూడా తిరుమలకు వచ్చే భక్తులకు మంచి ఆహార పదార్థాలను అందించాలని హితవు పలికారు. ఆరోగ్యానికి హానికరమైన చైనీస్ వంటకాలను పూర్తిగా నిలిపివేయాలని ఈ సందర్భంగా సీహెచ్ వెంకయ్య చౌదరీ సూచించారు. హోటల్ సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణలో ఉండి.. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా భక్తులకు సేవలు అందించాలని కోరారు. గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. హోటళ్ల వద్ద ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ పత్రాలు కనిపించేలా ఉంచాలని.. డిజిటల్ చెల్లింపులకు ఏర్పాట్లు చేయాలని ఆయన హితవు పలికారు. హోటల్ లైసెన్స్‌ను గడువులోగా పునరుద్ధరించు కోవాలని.. అన్ని హోటల్‌లలో ధరల పట్టికను కనిపించేలా ఉంచాలని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల తయారీలో సిలిండర్ల వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని.. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. హోటళ్ల యజమానులు కలిసికట్టుగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని టీటీడీ అదనపు ఈవో పిలుపునిచ్చారు. భక్తులకు సురక్షితమైన తాగునీరు అందించాలని.. నీటిని, విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు. త్వరలో 5 నుంచి 10 హోటళ్లలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ నిబంధనలు అమలు చేస్తామని అందుకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. హోటళ్లకు టీటీడీ అన్ని విధాలా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలోనే తమ సమస్యలను హోటళ్ల నిర్వాహకులు అదనపు ఈవో దృష్టికి తీసుకువచ్చారు. వాటిని విన్న సీహెచ్ వెంకయ్య.. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# సప్త సముద్రాలు దాటి వెళ్లినా ఎవ్వరినీ వదలిపెట్టం..

**ఆంధ్రప్రదేశ్:** వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతు న్న పోలీసులను.. తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర హెచ్చరికలు చేశారు. కార్యకర్తలు పడుతున్న బాధలు చూస్తున్నానని జగన్ 2.0లో వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారు సప్తసముద్రాలు దాటి వెళ్లినా వదిలిపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలను అధికారులు, పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తాజాగా వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ.. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం.. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ.. పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో పాటు ఆయా జిల్లాల ముఖ్య నేతలతో వైఎస్ జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టే వారిని ఎవ్వరినీ వదలమని హెచ్చరించారు.

రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ కార్యకర్తలు పడుతున్న బాధలు చూస్తున్నానని.. ఈ సందర్భంగా తాను హామీ ఇస్తున్నానని వైఎస్ జగన్ తెలిపారు. కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశానని.. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వెల్లడించారు. ఎవ్వరినీ వదలం.. ఎక్కడున్నా వదలమని తేల్చి చెప్పారు. కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులకు జగన్ సూచించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని చట్టం ముందు నిలబెడదామని పేర్కొన్నారు.

ఇవాళ ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న దుర్మార్గం.. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుందని జగన్ తెలిపారు. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడ ఉన్నా.. ఒకవేళ రిటైర్ అయినా.. ఇంకా సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. అప్పుడు మామూ లుగా ఉండదని మాస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రశ్నించ కూడదని నిరంకుశత్వం, డైవర్షన్.. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు, సంబంధం లేని కేసుల్లో ఇరికిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి రాజకీ యాలు గతంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. ప్రజల్లో చులకన అయ్యారు కాబట్టే చంద్రబాబు ఇవన్నీ చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు.

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని.. దీంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని జగన్ తెలిపారు. ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా.. వెంటనే వాటిని పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఒకరోజు తిరుపతి లడ్డూ అని.. ఇంకోరోజు సినీ నటి కేసు అని.. ప్రజలను ఏమార్చుతున్నారని మండిపడ్డారు. కూటమి నేతలకు ప్రజల్లోకి వెళ్లే ధైర్యం లేదని.. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేరని అన్నారు. విద్యార్థులు, రైతులు, యువత, పింఛన్‌దారులు తమ డబ్బులు ఏమయ్యాయని అడుగుతారని.. ఎన్నికల ముందు మాట ఇచ్చి, ఇప్పుడు మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి వచ్చిందని వైఎస్ జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే భర్త హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు..

**కర్నూలు:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2017లో జరిగిన ఈ హత్య కేసులో 11 మంది నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పింది. ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించింది. ప్రస్తుత ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పేరును గతంలోనే తొలగించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరోకరు చనిపోయారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించి ంది. ఈ కేసును విచారిస్తున్న కర్నూలు జిల్లా కోర్టు.. గురువారం తీర్పు వెల్లడించింది. దీనిలో భాగంగా ఈ కేసులో నిందితులగా ఉన్న 11 మందికి కర్నూలు జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. దానితోపాటుగా ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించింది. ఈ మేరకు జిల్లా జడ్జి కబర్ది తీర్పు వెల్లడించారు. కృష్ణగిరి మండలంలో వైసీపీ నేత చెరుకులపాడు నారాయణరెడ్డి 8 సంవత్సరాల క్రితం అనగా 2017, మే 21న హత్యకు గురయ్యారు. ఇక ఈ కేసులో 29 మంది సాక్షులను విచారించిన కోర్టు.. వారిలో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. అంతేకాక ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, దేవనకొండకు చెందిన కప్పట్రాళ్ల బుజ్జమ్మ పేర్లను గతంలోనే.. న్యాయస్థానం ఆదేశాల మేరకు తొలగించారు. ఈ హత్య కేసులో మొత్తం 19 మంది నిందితులు కాగా వారిలో ఒకరు మృతి చెందారు. కేఈ శ్యాంబాబు, బుజ్జమ్మతో పాటుగా మరో ఐదుగురి పేర్లను కేసు నుంచి తొలగించారు. ఇక, 11 మంది నిందితులైన రామాంజనేయులు, రామానాయుడు, రామకృష్ణ, బాలు, చిన్న ఎల్లప్ప, పెద్ద ఎల్లప్ప, వెంకట్రాముడు, గంటల శ్రీను, నారాయణ, బీసన్న గారి రామాంజనేయులు, పెద్ద బీసన్నకు కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటుగా 1000 రూపాయల జరిమానా కూడా విధించింది.

రామకృష్ణాపురంలో ఓ వివాహానికి హాజరై వస్తుండగా క్రిష్ణగిరి సబ్ స్టేషన్ దగ్గర.. నారాయణరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. రాజకీయ ప్రత్యర్థులు కాపుగాసి అతి కిరాతకంగా నారాయణ రెడ్డిని హత్య చేశారు. ఈ సంఘటనలో నారాయణరెడ్డి తో పాటు ఆయన అనుచరుడు బోయ సాంబశివుడు కూడా హత్యకు గురయ్యారు. నారాయణరెడ్డి అనుచరుడు కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు 19 మంది నిందితులపై కేసు నమోదు చేశారు. ఇకఈ జంట హత్యల కేసులో 19 మంది నిందితులు కాగా ఒకరు మృతి చెందారు. ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కూడా గతంలో నిందితుడిగా ఉండేవారు. సుదీర్ఘకాలం విచారణ అనంతరం 11 మందికి శిక్ష విధించింది కోర్టు.. సాక్షాధారాలు రుజువు కాకపోవడంతో మిగితావారిని నిర్దోషులుగా ప్రకటించింది.

# ఆ శక్తి నాకు మాత్రమే ఉంది

**ఆంధ్రప్రదేశ్:** పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ సమ యంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ స్పందిస్తూ.. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపేం దుకు తాను ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ఇందు కోసం అమెరికాలోని నాయకులను కలిశానని.. మే 10న మోదీ, అమిత్ షాతో భేటీ తర్వాత పాకిస్తాన్ వెళ్తానని సంచలన కామెంట్స్ చేశారు.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ దాడులు నిర్వహించి దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ప్రస్తుతం పాక్-ఇండియా బోర్డర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దు ప్రాంతాల ప్రజల్లో యుద్ధ భయం నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన కామెంట్స్ చేశారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని నివారించేందుకు తాను ప్రయత్నిస్తున్నానని అన్నారు.

నేడు అనంతపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు రాత్రింబవళ్లు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. అమెరికాలోని కీలక నాయకులను మూడు రోజుల క్రితం రహస్యంగా కలిశానని.. యుద్ధాన్ని ఆపే శక్తి తనకే ఉందని వారు చెప్పారని వివరించారు. మే 10న ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలను కలిసిన అనంతరం.. ఆదివారం పాకిస్తాన్ వెళ్తున్నాని కేఏ పాల్ వెల్లడించారు. పాకిస్తాన్ యుద్ధం ఆపే ప్రయత్నాల్లోనే ఉందని ఆయన పేర్కొన్నారు. 2002లో ప్రధాని మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాను పాకిస్తాన్ వెళ్ళిన విషయాన్ని పాల్ గుర్తు చేశారు. భారత్ ఉగ్రవాదులను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటోందని పాక్ పౌరులను కాదని ఆయన స్పష్టం చేశారు.

ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది..

ఇక పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలకు వివరించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో..



మెరుపు దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని.. పాక్ ప్రతిదాడి చేస్తే సమర్థంగా తిప్పికొడతామని హెచ్చరించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. అన్ని పార్టీలు ఆపరేషన్ సిందూర్‌కు మద్దతు తెలిపాయని, జాతీయ భద్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాయని పేర్కొన్నారు. భారత సైన్యాన్ని ప్రశంసిస్తూ కేంద్ర ప్రభుత్వం, సైన్యం తీసుకునే చర్యలకు మద్దతు ఇస్తామని పార్టీలు తెలిపాయని ఆయన వెల్లడించారు.

# ఈ జిల్లాల్లో మాడు పగిలే ఎండలు..

**ఆంధ్రప్రదేశ్:** ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రేపు రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 42-43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని %ఇూరా-ణపీూ% తెలిపింది. వడగాలులు వీచే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అయితే కొన్ని జిల్లాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు తీవ్రత పెరిగింది. భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతూ.. బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో రాష్ట్రంలోని రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఎండలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రేపు (మే 7) రాష్ట్రంలో 42 డిగ్రీ సెంటిగ్రేడ్ నుంచి 43.5 డిగ్రీ సెంటిగ్రేడ్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందదని ఎండీ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు.

మన్యం జిల్లా పాలకొండ, తూర్పుగోదారవి జిల్లా గోకవరం, కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలాలతో పాటు మరో 21 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. రేపు అల్లూరి జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలకు



ఛాన్స్ ఉందని చెప్పారు. మిగిలిన జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం పేర్కొన్నారు. పిడుగుపాటు, ఎండతీవ్రత పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

1వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి తరచూ నీరు తాగుతూ ఉండాలి.

1లేత రంగుల్లో వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవాలి.

1ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నేరుగా ఎండలో తిరగకపోవడం మంచిది.

1బయటకు వెళ్లినప్పుడు తలకు, ముఖానికి గొడుగు లేదా టోపీతో రక్షణ కల్పించాలి.

1చర్మాన్ని హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కాపాడుకోవడానికి సన్‌స్క్రీన్ లోషన్‌ను ఉపయోగించాలి.

1సులభంగా జీర్ణమయ్యే, పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి. వేయించిన, కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి.

1మద్యం, కెఫిన్ కలిగిన పానీయాలకు దూరంగా ఉండాలి. ఇవి శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి.

1తరచూ చల్లటి నీటితో ముఖం, మెడ కడుక్కోవడం, స్నానం చేయడం లాంటివి చేయాలి.

1అధిక దాహం, తక్కువ మూత్రవిసర్జన, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలి.

1డీహైడ్రేషన్ ఎక్కువగా ఉంటే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ తీసుకోవాలి.

1వృద్ధులు, పిల్లలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వారిని ప్రత్యేకంగా జాగ్రత్తగా చూసుకోవాలి.

# రైతులకు 20 వేలు, తల్లికి వందనంపైనా అప్డేట్..



**ఆంధ్రప్రదేశ్:** కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ, పునర్విభజన చట్టం లోనూ పేరు మార్పునకు ఆమోదం తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మున్సిపల్ శాఖకు సంబంధించిన 281 పనులకు అనుమతి లభించింది. అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించినందుకు ప్రధాని మోదీకి కేబినెట్ కృతజ్ఞతలు తెలిపింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ముఖ్యమైన తీర్మానాలపై చర్చించి ఆమోదం తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలతో పాటుగా.. కీలక అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులు.. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఆమోదం తెలిపారు. ఏపీ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చడం, ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించారు. కేబినెట్ ఆమోదం తర్వాత కేంద్రానికి పంపే అవకాశం ఉంది. దేశ సరిహద్దులో యుద్ధ వాతావరణం, తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు కేబినెట్ అభినందనలు తెలిపింది. అలాగే ఏపీలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే అంశంపై నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. లేబర్ అండ్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి 2019లో గత ప్రభుత్వం ఆమోదించి.. కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న 3 బిల్లులను వెనక్కి తీసుకునే అంశంపై నిర్ణయం తీసుకున్నా రు. అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రివర్గం ధన్యవాదాలు తెలపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రధాని మోదీని ప్రశంసిస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని అనికేత్ అని అభివర్ణించారు.. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమన్నారు. అనికేత్ అంటే ఇళ్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. అనికేత్ అనేది శివుడికి కూడా ఒక పేరు. విశ్వంలోని ప్రతి కణం ఒక ఇల్లు, అయినప్ప టికీ అతనికి స్వంత ఇల్లు లేదు. నేడు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, కామాఖ్య నుంచి ద్వారక వరకు మొత్తం భారతదేశాన్ని తనదిగా భావించిన అదే 'అనికేత్'. తాను నిరాశ్రయుడైనా 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' కింద కోట్లాది మందికి ఇళ్లను అప్పగించాడు' అన్నారు.

## టీడీపీ ఎంపీ కుటుంబంలో విషాదం

# ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం..

**ఆంధ్రప్రదేశ్:** ఉత్తరాఖండ్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు పర్యాటకులతో వెళ్తున్న ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలి ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో అనంతపురం టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు ఉన్నారు. ఆయన సోదరి వేదవతి కుమారి మృతి చెందగా, బావ భాస్కర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, విచారణకు ఆదేశించారు.

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది.. పర్యాటకులతో ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఆరుగు పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.. అయితే ఈ ఘటనలో అనంతపురం టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు ఒకరు చనిపోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ హెలికాప్టర్ ప్రమాదంలో అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి (48) చనిపోయారు.. బావ భాస్కర్ (51) తీవ్రంగా గాయపడ్డారు.. ఆయన రుషికేశ్‌లోని ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే చనిపోయినవారిలో విజయా రెడ్డి అనే తెలుగు మహిళ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఐదుగురు మహిళలు ఉన్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు ఉన్నట్లు తెలుస్తోంది. అంబికా లక్ష్మీనారాయణ ఈ ఘటనపై సమాచారాన్ని తెలుసుకునే పనిలో



ఉన్నారు.. ఉత్తరాఖండ్‌లో అధికారుల్ని సంప్రదిస్తున్నారు.

ఈ ప్రవైవేట్ హెలికాప్టర్ ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తుండగా ఇవాళ ఉదయం 9 గంటల ప్రాంతంలో.. ఏం జరిగిందో తెలియదు కానీ.. గంగ్నాని ప్రాంతం సమీపంలో ఒక్కసారిగా హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స అందిస్తున్నారు. పోలీసులు, సహాయక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో ఈ ప్రమా దం జరిగినట్లు ప్రాథమికంగా చెబుతున్నారు. ఈ ఘట నకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

హెలికాప్టర్‌లో టెక్నికల్ సమస్య తలెత్తిందా లేక ఇంకేదైనా కారణం వల్ల ప్రమాదం జరిగిందా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది . ఈ ఘటనపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఈ దుర్ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని, ప్రమాదంపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్టు పుష్కర్ సింగ్ ధామి తెలిపారు.

ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్ర జరుగుతోంది.. ఈ యాత్ర కోసం, పవిత్ర పుణ్య క్షేత్రాలు (యమునోత్రి, గంగోత్రి, కేధార్‌నాథ్, భద్రీనాథ్) దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు పర్యాటకులు వస్తున్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన యాత్రకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే ఈ యాత్రకు పర్యాటకులు హెలీకాప్టర్‌ను ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలోనే హెలీకాప్టర్‌లో వెళుతుండగా కుప్పకూలిపోయింది. చార్‌ధామ్ యాత్ర ప్రారంభైన 5 రోజులకే ఈ ప్రమాదం జరగడం బాధాకరం. అయితే వీరిలో తెలుగువారు.. అందులో ఎంపీ సోదరి చనిపోవడం విషాదం నింపింది.

పర్యాటకులతో ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ కుప్పకూలింది. అయితే ఈ ఘటనలో అనంతపురం టీడీపీ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు ఒకరు చనిపోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి (48) చనిపోయారు.. బావ భాస్కర్ (51) తీవ్రంగా గాయపడ్డారు..



# ఇండియా-పాక్ మధ్య ఉద్రిక్తతలు..

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం దేశంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కరాచీ బేకరీల యాజామాన్యం ఆందోళన చెందుతోంది. విశాఖపట్నంలో ఒక బేకరీపై దాడి జరగడంతో.. హైదరాబాద్‌లోని కరాచీ బేకరీల యజమనాలు అప్రమత్తమయ్యారు. తాము వంద శాతం భారతీయులమేనని.. దేశ విభజన తర్వాత 1953లోనే ఇక్కడ బేకరీలు ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశాయి. కేవలం చరిత్ర ఆధారంగానే కరాచీ అని పేరు పెట్టాల్సి వచ్చిందని చెబుతున్నారు.

పహల్గాం ఉగ్రదాడి దేశవ్యాప్తంగాతీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ దాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు ప్రతీకారంగా.. భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు కేంద్రం ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశంలోని కరాచీ బేకరీలకు కొత్త కష్టం వచ్చింది. పాకిస్తాన్ ప్రధాన నగరాల్లో ఒకటైన కరాచీ పేరుతో ఇండియాలో బేకరీలు ఉన్నాయి. హైదరాబాద్ నగరంలోనూ పలు ప్రాంతాల్లో కరాచీ బేకరీలు ఉన్నాయి.

అయితే ఉగ్రదాడి, రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కరాచీ బేకరీల యాజమాన్యం భయాందోళనలకు గురువుతుంది. రెండ్రోజుల క్రితం విశాఖలోని కరాచీ బేకరీపై హిందూ జన జాగరణ సమితి సభ్యులు దాడి చేశారు. దీంతో హైదరాబాద్ నగరంలోని కరాచీ బేకరీల ముందు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. మమ్మల్ని భారతీయులుగానే గుర్తించండి అంటూ కరాచీ బేకరీ యాజమాన్యం ప్రత్యేకంగా బోర్డులు పెట్టింది. దేశ విభజన తర్వాత తాము పాకిస్తాన్ నుంచి వలస వచ్చి 1953 లోనే ఇక్కడ వ్యాపారం ప్రారంభించామంటూ బోర్డులు పెట్టారు.

'కరాచీ బేకరీ వంద శాతం ఇండియన్ బ్రాండ్. హైదరాబాద్‌లోనే 1953లో బేకరీని మ్పొదటగా ప్రారంభించాం. మా బేకరీకి ఉన్న పేరు చరిత్రలో ఒక భాగమే. అది జాతీయతకు సంబంధించినది కాదు. మేం భారతీయులమని గర్వంగా చెబుతున్నాం.' అని కరాచీ బేకరీల ముందు బోర్డులు పెట్టడంతో పాటు జాతీయ జెండాలను ఏర్పాటు చేశారు. ఈ బోర్డులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఖాన్చంద్ రామ్నాని అనే సింధీ హిందూ 1947లో భారతదేశ విభజన సమయంలో కరాచీ నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చాడు. ఆ తర్వాత 1953లో బేకరీని స్థాపించారు. ఈ బేకరీకి పాకిస్తాన్‌లోని కరాచీ నగరం పేరు పెట్టారు. హైదరాబాద్‌లోని మొజాంజాహి మార్కెట్ పక్కన రామ్నాని మొదటి కరాచీ బేకరీని ప్రారంభించారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో 20 బ్రాంచిలు ఉండగా దేశ, విదేశాల్లోనూ కరాచీ బేకరీకి బ్రాంచిలు ఉన్నాయి.

# హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం..

హైదరాబాద్: భూకబ్జాలు, ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణల వంటి సమస్యలకు చెక్ పెట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం.. ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించింది. అదే హైడ్రా (హైదరాబాద్ విపత్తు స్పందన ఆస్తుల పర్యవేక్షణ పరిరక్షణ ఏజెన్సీ) అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఇక రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రాకు చట్టబద్ధత లేదన్న విమర్శలు రావడంతో.. ఏకంగా చట్టాన్ని సవరించి మరీ హైడ్రాకు చట్టబద్ధతను కల్పించారు. అంతేకాక హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. ఇక హైడ్రా పరిధిని మరింత విస్తరిస్తూ.. ఏకంగా ప్రత్యేక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. దాన్ని ఏర్పాటు చేసింది. నేడు మే 8, గురువారం నాడు దాన్ని ప్రారంభించనున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైడ్రా ఆధ్వర్యంలోని పోలీసు స్టేషన్ నేడు అందుబాటులోకి రానున్నట్టు కమిషనర్ ఏ.వి.రంగనాథ్ వెల్లడించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు దీన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా హైడ్రా సంస్థకు మద్దతుగా నిర్మించబడింది. రాణిగంజ్‌లోని బుద్ధభవన్ పక్కనున్న జీం2 భవనంలో ఈ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. 10,500 చదరపు అడుగులు విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు.




**తొలి ఎస్‌హెచ్ఓగా తిరుమల్...**

హైడ్రా పోలీస్ స్టేషన్‌కు ఏసీపీ తిరుమల్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక ఈ స్టేషన్లో ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 30 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించనున్నారు. ఈ హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల ఆక్రమణల కేసులపై దృష్టి సారించనుంది. ఇప్పటికే ఇతర పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన పలు భూకబ్జా కేసులను, నూతనంగా ఏర్పాటుకానున్న హైడ్రా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసే అవకాశముంది. దీనివల్ల సంబంధిత వ్యవహారాలపై మరింత వేగంగా స్పందించేందుకు, నిర్భయంగా చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది.

# ఆధార్ కార్డు లేకున్నా ఉచిత ప్రయాణం..

తెలంగాణ: ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే మహిళలు ఉచిత ప్రయాణానికి ఆధార్‌తో పాటు ఇతర గుర్తింపు కార్డులను కూడా ఉపయోగించవచ్చని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఆర్టీసీ సేవలను మెరుగుపరచడం, సంస్థను లాభాల బాట పట్టించడం ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి.. ఇది అనేక మంది మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారింది.

ఈ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకోవాలంటే.. మహిళలు తమ గుర్తింపు కార్డును ఆర్టీసీ కండక్టర్ లేదా డ్రైవర్‌కు చూపించి జీరో టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ విషయంలో ప్రయాణికుల నుండి వచ్చిన సందేహాలకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఇటీవల ఒక స్పష్టతనిచ్చారు. ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఉచిత ప్రయాణం కోసం కండక్టర్లకు కొన్ని ప్రత్యేక గుర్తింపు కార్డులను చూపించవచ్చని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఒరిజినల్ ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కార్డులను ప్రయాణానికి అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ కార్డు మాత్రమే తప్పనిసరి కాదని.. ఇతర అధికారిక గుర్తింపు పత్రాలను కూడా వినియోగించుకోవచ్చని ఆయన తెలియజేశారు.



టికెట్ తీసుకోమంటే.. చంద్రబాబు వీడియో చూపించారు.. ఇదేందమ్మా?

గతంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి ఆధార్ కార్డును మాత్రమే గుర్తింపుగా అడిగేవారు. అయితే.. ఇప్పుడు ఓటర్ ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర గుర్తింపు పత్రాలను కూడా అనుమతించడంతో.. ఆధార్ కార్డు లేని మహిళలకు ఇది ఎంతో ఉపశమనం కలిగించింది. అయితే.. మహిళలు ఏ గుర్తింపు కార్డు చూపించినా, వారు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.

వీసీ సజ్జనార్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సంస్థలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆయన ఆర్టీసీ సేవలను మెరుగుపరచడం ద్వారా ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని అందించడానికి కృషి చేస్తున్నారు.

సంస్థను లాభాల బాటలో నడిపించడం.. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆయన ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలను సాధించడానికి ఆర్టీసీ అనేక నూతన కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం తెలంగాణలోని మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చింది. ఇది వారి ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా.. వారి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరిచింది.

# ప్రతి జిల్లాకు క్యాన్సర్ సెంటర్..

## మెడికల్ కాలేజీ భూమి పూజలో మంత్రి వ్యాఖ్యలు..

తెలంగాణ: ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు అనేక చర్యలు తీసుకుంటోంది. ఖమ్మంలో కొత్త మెడికల్ కాలేజీని ప్రారంభించడంతో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా ట్రామా సెంటర్లు, క్యాన్సర్ నిర్ధారణ కేంద్రాలు, డయాలసిస్ సౌకర్యాలను మెరుగుపరుస్తోంది. మారుమూల ప్రాంతాలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి దామోదర రాజ నరసింహ అన్నారు. రాబోయే వైద్య నియామకాల నోటిఫికేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు ఉంటుందని.. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ అనేక కీలక కార్యక్రమాలు చేపడుతోంది. రాష్ట్రంలో వైద్య సదుపాయాలను మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో కొత్త మెడికల్ కాలేజీకి భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కల అని మంత్రి రాజనర్సింహ అన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకుంది. గోదావరి పరివాహక ప్రాంతంలో వైద్య విద్యను అందుబాటులోకి తేవడం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలు వైద్యం కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ దగ్గర్లోనే నాణ్యమైన వైద్య సేవలు



పొందగలుగుతారు. అంతేకాకుండా.. రాష్ట్రంలో అవసరమైన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదాల బాధితులకు సత్వర వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాల్లో మొబైల్ క్యాన్సర్ సెంటర్, ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించామని.. త్వరలో 80 ట్రామా సెంటర్లను ఏర్పాటు చేస్తామని మంత్రి రాజనర్సింహ తెలిపారు. ఒక్కో ట్రామా సెంటర్‌కు సుమారు 5 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

**వైద్యుల బాధ్యత..**

వైద్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదని మంత్రి రాజనర్సింహ అన్నారు. వైద్యులు దేవుడితో సమానంగా ప్రజలు భావిస్తారని.. ఆ నమ్మకాన్ని నిజం చేయాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని ఆయన గుర్తు చేశారు.

**ఉద్యోగాల భర్తీ..**

ప్రభుత్వం వైద్య శాఖలో ఖాళీలను భర్తీ చేయడానికి చురుగ్గా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకు 8 వేల పోస్టులను భర్తీ చేశామని.. త్వరలో మరిన్ని పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే నోటిఫికేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు ఉంటుందని.. దీనివల్ల ఎవరికీ నష్టం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**ఇతర ఆరోగ్య కార్యక్రమాలు..**

వరంగల్ జిల్లాలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన చికిత్స అందించవచ్చు.

డయాలసిస్ రోగుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. డయాలసిస్ సేవలు అవసరమైన వారికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ప్రతి ఆదివాసీ మండలానికి రెండు అంబులెన్సులు కేటాయించారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలోని వందనం, కోడుమూరు ప్రాంతాల్లో నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల స్థానికంగానే నర్సింగ్ విద్య అభ్యసించే అవకాశం లభిస్తుంది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి నగరాల్లో సి-సెక్షన్ ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని తగ్గించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయనుందని మంత్రి తెలిపారు.

# విభజన తర్వాత మా తాత పాకిస్థాన్ నుంచి వచ్చేశాడు..

హైదరాబాద్: కరాచీ బేకరీ 70 ఏళ్లుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగా పేరుగాంచింది. అయితే, పహల్గాం ఉగ్రదాడి తర్వాత బేకరీ పేరు మార్చాలనే డిమాండ్లు పెరిగాయి. దీంతో కరాచీ బేకరీ వ్యవస్థాపకుల వారసులు తమకు మద్దతు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం, పోలీసులను కోరారు. తాము దేశ విభజన సమయంలో కరాచీ నుండి వచ్చి ఇక్కడ వ్యాపారం ప్రారంభించామని వారు తెలిపారు. తమది హైదరాబాద్ అని.. ఇది పాకిస్థాన్ బ్రాండ్ కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వివరాలు..



కరాచీ బేకరీకి రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశ వ్యాప్తంగా మంచి క్రేజ్ ఉంది. విదేశాల్లో సైతం ఔట్‌లెట్లు స్థాపించారు. వెజ్ స్నాక్స్, నాణ్యమైన, రుచికరమైన కేకులు,కుకీస్, ఇతర చిరుతిళ్లకు కరాచీ బేకరి పెట్టింది పేరు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో కరాచీ బేకరీ బ్రాంచెస్ ఉన్నాయి. మొన్నటి వరకు కూడా వీరి వ్యాపారం జోరుగా సాగింది.అయితే పహల్గాం ఉగ్ర దాడి తర్వాత కరాచీబేకరి యాజమాన్యం బిక్కు బిక్కుమంటు గడపాల్సిన పరిస్థితి తలెత్తింది. అంతేకాక కరాచీ బేకరి వ్యవస్థాకుడి వారసులు మీడియాతో మాట్లాడుతూ.. తమకు మద్దతివ్వాల్సిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ, కమిషనర్‌లను అభ్యర్థించారు.

కరాచీ బేకరి వ్యవస్థాపకులు అయిన ఖాన్‌చంద్ రామ్నాని వారసులు తాజాగా 'న్యూస్ ఏజెన్సీ పీటీఐతో మాట్లాడారు. 'కరాచీ బేకరి స్థాపించి 70 ఏళ్లకు పైనే అవుతోంది. 1947లో దేశ విభజన జరిగిన సమయంలో సింధీ హిందూ అయిన మా తాత గారు ఖాన్‌చంద్ రామ్నాని కరాచీ నుంచి హైదరాబాదుకు వలస వచ్చారు. ఆ తర్వాత 1953లో మొజాంజాహి మార్కెట్‌లోని సీనా బేకరీ పక్కన హైదరాబాదులో మొదటి కరాచీ బేకరీని ప్రారంభించారు' అని వారు తెలిపారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే తమకు (కరాచీ బేకరి) 23 శాఖలు ఉన్నాయని చెప్పారు. 'మాది ఇండియానే. ఇది పాకిస్థాన్ బ్రాండ్ కాదు. దయచేసి పేరు మార్చుకోమని చెప్పవద్దు. ఈ విషయంలో తెలంగాణ సీఎం సాబ్, డీజీపీ, కమిషనర్ మాకు మద్దతివ్వాలని కోరుతున్నాం' అని ఖాన్‌చంద్ రామ్నాని వారసులు అభ్యర్థించారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశంలోని కరాచీ బేకరీలకు కొత్త కష్టం వచ్చింది. ఈబేకరీ పేరు కరాచీ.. ఇది పాకిస్తాన్ ప్రధాన నగరాల్లో ఒకటైన కరాచీ నగరాన్ని సూచిస్తుంది. కరాచీ బేకరి పేరు మార్చాలంటూ.. రెండ్రోజుల క్రితం విశాఖలోని కరాచీ బేకరీపై హిందూ జన జాగరణ సమితి సభ్యులు దాడి చేశారు. దీంతో హైదరాబాద్ నగరంలోని కరాచీ బేకరీల ముందు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. మమ్మల్ని భారతీయులుగానే గుర్తించండి అంటూ కరాచీ బేకరీ యాజమాన్యం ప్రత్యేకంగా బోర్డులు పెట్టింది. దేశ విభజన తర్వాత తాము పాకిస్తాన్ నుంచి వలస వచ్చి 1953 లోనే ఇక్కడ వ్యాపారం ప్రారంభించామంటూ బోర్డులు పెట్టారు.

# రైలు ఎక్కాలంటే చర్లపల్లికి వెళ్లాల్సిందే..

హైదరాబాద్: హైదరాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికుల సౌకర్యార్థం చర్లపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి చెందుతోంది. వేసవి రద్దీని తట్టుకోవడానికి దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి - బెర్హాంపూర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ ప్రత్యేక రైళ్లు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయి. ఈ రైళ్ల రాకపోకలు, స్టేషన్ వివరాలు ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటాయి. చర్లపల్లి స్టేషన్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికులకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది సికింద్రాబాద్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లోని రద్దీని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ స్టేషన్ హైదరాబాద్ శివారు ప్రాంతాల ప్రజలకు రైలు ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఇక్కడ ప్రయాణికుల సౌకర్యార్థం అనేక సదుపాయాలు ఉన్నాయి. వేసవి సెలవుల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి మీదుగా మరిన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ముఖ్యంగా చర్లపల్లి - బెర్హాంపూర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించగా..ఆ రూట్‌లో వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. దక్షిణ మధ్య రైల్వే వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి - బెర్హాంపూర్ మధ్య 16 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్ల వివరాల్లోకి వెళ్తే.. రైలు నంబర్ 07027 చర్లపల్లి నుండి బెర్హాంపూర్ వరకు, ప్రతిశుక్రవారం రాత్రి 8:15 గంటలకు బయలుదేరుతుంది.

# తండ్రి కారు కొనివ్వకపోతే మాత్రం..

జనగామ: జిల్లా మరిగడికి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తండ్రి కారు కొనివ్వలేదన్న కారణంతో సాయిరాజ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని సూసైడ్‌కు పాల్పడ్డాడు. క్షణికావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం తల్లిదండ్రులకు తీరని బాధను మిగిల్చింది.

నేటి యువత విచక్షణ కోల్పోతున్నారు. చిన్న చిన్న సమస్యలకు, క్షణికావేశానికిలోనై ఎంతో విలువైన ప్రాణాలను తీసుకుంటూ తమ తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. భవిష్యత్తును ఊహించలేని తొందరపాటు నిర్ణయాలతో తిరిగిరాని లోకాలకు చేరుకుంటున్నారు. తాజాగా.. జనగామ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మరిగడికి గ్రామానికి చెందిన ఓ 22 ఏళ్ల యువకుడు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకున్నాడు. తండ్రి కారు కొనివ్వలేదని మనస్తాపంతో గ్రామానికి చెందిన కూరాకుల సాయిరాజ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సాయిరాజ్ ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. అయితే తనకు కారు కొనిస్తే డ్రైవింగ్ వృత్తిలో స్థిరపడతానని గత కొన్ని రోజులుగా తండ్రిని అడుతున్నాడు. తండ్రి కనకయ్య మాత్రం తన వద్ద అన్ని డబ్బులు లేవని కారు కొనివ్వలేనని చెప్పాడు. దీంతో మనస్థాపం చెందిన సాయిరాజ్ బుధవారం (మే 7) వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. క్షణికావేశంలో కఠిన నిర్ణయం తీసుకొని తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చాడు. ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది. కారు కొనివ్వకపోతే మాత్రం ఇలాంటి నిర్ణయం తీసుకుంటారా..? అని స్థానికులు చర్చించుకుంటున్నారు. తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**లారీ ఢీకొని వ్యక్తి మృతి..**

ఇక భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాటారం-భుపాలపల్లి జాతీయ రహదారిపై చింతకాని మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక లారీ అదుపు తప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో తులసగారి రాజలింగం (55) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన రాజలింగం వ్యక్తిగత పనిపై కొత్తపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.




# హైదరాబాద్‌లో టీసీఎస్ కొత్త ఆఫీస్..

హైదరాబాద్: హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ నగరాలతో పోటీపడుతోంది. నగరం ప్రధాన ఐటీ హబ్‌గా మారడంతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట ప్రాంతాల్లో ఆఫీస్ స్పేస్‌కు భారీ డిమాండ్ ఉంది. తాజాగా.. టీసీఎస్ కంపెనీ నానక్‌రామ్‌గూడలోని రాజపుష్ప పారడిగ్మ్‌లో 10 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని 15 ఏళ్లకు నెలకు రూ. 4.37 కోట్ల అద్దెతో లీజుకు తీసుకుంది. ఏడాదికి రూ. 52.44 కోట్లు అద్దె రూపంలో చెల్లించనుంది. ఈ భారీ లీజు వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతూ మహా నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. ముఖ్యంగా హైదరాబాద్ ప్రధాన ఐటీ హబ్‌గా మారింది. దీనికి అనుగుణంగానే నగరంలో రియల్ ఎస్టేట్ రంగం కూడా ఊహించని విధంగా అభివృద్ధి చెందింది. ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే ఒక ముఖ్యమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయి. ప్రధానంగా మాదాపూర్, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్, కోకాపేట వంటి ప్రాంతాల్లో ఆఫీస్ స్పేస్‌కు భారీ డిమాండ్ ఉంది. ఆయా ప్రాంతాల్లో భారీగా ఐటీ కంపెనీలు ఉండటంతో కార్యాలయ నెలవారీ అద్దెలు కళ్లు చెదిరేలా ఉంటున్నాయి.

తాజాగా.. టాప్ ఐటీ సేవల సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ నగరంలో ఓ కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకుంది. నానక్‌రామ్‌గూడ రాజపుష్ప పారడిగ్మ్‌లో ఏకంగా 10 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని టీసీఎస్ 15 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. అయితే ఆఫీస్ స్పేస్ నెలవారీ అద్దె తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఈ స్థలం కోసం టీసీఎస్ నెలకు రూ. 4.37 కోట్ల అద్దె చెల్లించనుంది. అంతేకాకుండా, ఆరు నెలల అద్దెకు సమానమైన రూ. 26.2 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్‌గా ముందే చెల్లించింది. మ్పొత్తం ఏడాది కాలానికి 52.44 కోట్లు అద్దె రూపంలో చెల్లించనుంది. రెంటల్ అగ్రిమెంట్ ప్రకారం.. ప్రతి ఏడాది 12 శాతం చొప్పున అద్దె పెరుగుదల ఉంటుంది.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన రాజపుష్ప గ్రూప్ అభివృద్ధి చేసిన రాజపుష్ప పారడిగ్మ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నడిబొడ్డున ఈ కమర్షియల్ బిల్డింగ్ నిర్మించింది. 2022లో నిర్మాణం పూర్తయిన ఈ భవనంలో 19 అంతస్తులు ఉన్నాయి. ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్ట్, గ్రీనరీ, జిమ్, ఏటీఎం వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ఈ భవనం సమీపంలోనే విప్రో, ఐసీఐసీఐ, బ్రాడ్‌రిడ్జ్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కూడా ఉన్నాయి. దీంతో ఈ భవనాన్ని భారీ ఎత్తున అద్దె చెల్లించి టీసీఎస్ కంపెనీ లీజుకు తీసుకుంది. నెలవారీ అద్దె అన్ని కోట్లా అని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు.

# ఏం ప్లాన్ చేస్తున్నారో?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం 22' ప్రిపరేషన్ పనుల్లో బిజీగా ఉన్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్ లో అట్లీ కుమార్ దర్శకత్వంలో ఈ భారీ చిత్రం తెరకెక్కనుంది. 'పుష్ప 2' తర్వాత బన్నీ.. 'జవాన్' తర్వాత అట్లీ కలిసి చేస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజైన అనౌన్స్ మెంట్ వీడియో అందర్నీ ఆశ్చర్యపరిచింది. ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. అయితే ఇప్పుడు సడన్ గా బన్నీ ఓ బాలీవుడ్ స్టార్ హీరో ఇంట్లో ప్రత్యక్షం అవడం అనేక ఊహాగానాలకు తెర తీసింది.

'పుష్ప 2' మూవీతో ఇండియన్ ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేసిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. తన స్టార్ డమ్ ను నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్లే ప్లానింగ్ తో ఉన్నారు. ఇందులో భాగంగా కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో '22' చిత్రాన్ని అనౌన్స్ చేసారు. ఇదొక ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ అని బన్నీ ఇటీవలే క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. అయితే ఇప్పుడు ఉన్నట్టుండి అల్లు అర్జున్ బాలీవుడ్ స్టార్ హీరో ఇంటికి వెళ్లడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది.

2' సినిమా పనుల కోసం అల్లు అర్జున్ హైదరాబాద్ నుంచి ముంబైకి, అక్కడి నుంచి దుబాయ్ కి అన్నట్లుగా తిరుగుతున్నారు. ఇప్పుడు బాంబేలోనే ఎక్కువగా ఉంటున్న బన్నీ.. తాజాగా బాలీవుడ్ అగ్ర హీరో ఆమిర్ ఖాన్ను కలిశారు. స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి కొంత సమయం ముచ్చటించారు. వీరిద్దరూ కలిసి దిగిన ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర హీరోలిద్దరూ ఎందుకు మీట్ అయ్యారో? ఏం మాట్లాడుకున్నారో? అనేది తెలియదు కానీ.. ఆమీర్ ఇంట్లో అల్లు అర్జున్ కనిపించడం అనేక ఊహాగానాలు ప్రచారంలోకి రావడానికి కారణమైంది.

అల్లు అర్జున్ - అట్లీ సినిమాని హాలీవుడ్ స్టాండర్డ్స్ లో భారీ స్థాయిలో రూపొందించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. స్టార్ క్యాస్టింగ్, టాప్ నాచ్ టెక్నిషియన్స్ ఈ ప్రాజెక్ట్ లో భాగం అవుతున్నారు. అయితే ఇప్పుడు అమీర్ ఖాన్ తో బన్నీ భేటీ అవ్వడంతో.. 22' సినిమాలో బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఏదైనా స్పెషల్ రోల్ లో కనిపించే అవకాశం ఉందా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఆమీర్ ఖాన్ సినిమాలో అల్లు అర్జున్ నటించే ఛాన్స్ ఉందా? అనే డౌట్స్ కూడా వినిపిస్తున్నాయి.

ఆమిర్ ఖాన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ గా 'మహా భారతం' తెరకెక్కించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నారు. ఇటీవల ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. కొన్ని పార్ట్స్ గా తీసుకొస్తానని, వివిధ దర్శకులు వర్క్ చేస్తారని.. పలువురు స్టార్ హీరోలు భాగం కానున్నారని తెలిపారు. ఇప్పుడు అల్లు అర్జున్ - ఆమీర్ కలవడంతో.. మహా భరతం ప్రాజెక్ట్ లో బన్నీ నటించనున్నారా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# చిరంజీవికి సూటి ప్రశ్న..



మెగాస్టార్ చిరంజీవి, అలనాటి అందాల తార శ్రీదేవి హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'జగదేకవీరుడు అతిలోకసుందరి'. కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సోషియో ఫాంటసీ మూవీ.. 1990లో విడుదలై ఎన్నో సంచలనాలు సృష్టించింది. తుఫాన్ ను సైతం లెక్క చేయకుండా బాక్సాఫీస్ లెక్కలను సరి చేసింది. తెలుగు చిత్ర సీమలో క్లాసిక్ సినిమాల జాబితాలో చేరిపోయింది. అలాంటి ఎవర్ గ్రీన్ మూవీని ఆధునిక సాంకేతిక మెరుగులద్ది మరోసారి థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో దర్శక నిర్మాతలతో కలిసి చిరంజీవి ఓ స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.

'జగదేకవీరుడు అతిలోకసుందరి' సినిమా మే 9వ తేదీకి 35 ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో అదే రోజున భారీ ఎత్తున థియేటర్లలో రీ-రిలీజ్ చేస్తున్నారు. 2డీతో పాటుగా 3డీలోనూ విడుదల చేస్తున్నారు. దీని కోసం వైజయంతీ మూవీస్ సంస్థ కొత్త సినిమా రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తోంది. సినిమా విశేషాలతో పాటుగా తెర వెనుక జరిగిన కథలను తెలియజేస్తూ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి, రాఘవేంద్రరావు, నిర్మాత అశ్వినీ దత్ లతో యాంకర్ సుమ ఓ ఇంటర్వ్యూ నిర్వహించింది. దీనికి సంబంధించిన ప్రోమో తాజాగా విడుదలైంది.

మ్యాజికల్ రీయూనియన్ అని పేర్కొన్న ఈ వీడియోలో.. "మానవా అనడం మానవా నువ్వు.. చంపుతున్నావ్" అంటూ చిరంజీవి ఎంట్రీ ఇస్తారు. సుమని పలు రకాల భాషల్లో పలకరిస్తూ.. సినిమాలో గైడ్ రాజు పాత్ర కోసం 35 ఏళ్ల క్రితం నేర్చుకున్నానని అన్నారు. ఈ సందర్భంగా 'జగదేకవీరుడు అతిలోకసుందరి' సినిమా చేసే అవకాశం ఇచ్చినందుకు చిరు - అశ్వినీదత్ లకు రాఘవేంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. ఇళయరాజా జగదేక వీరుడు అయితే.. ఆయన సంగీతం అతిలోక సుందరి అని దర్శకేంద్రుడు కొనియాడారు.

"సూపర్ తీశారు.. ఏం తమాషా ఏంటి? మా బాస్ ని ఇరగదీసేశారు" అంటూ చిరంజీవి ఉత్తరాంధ్ర స్లాంగ్ లో మాట్లాడి అలరించారు. చివర్లో రామ్ చరణ్ ఎంట్రీ ఇచ్చి "మాకు తెలుసుకోవాలని ఉంది? ఆ రింగ్ ఏమైంది? ఆ చేప ఏమైంది? 35 సంవత్సరాలు అయింది. దీనికి జవాబు ఆ ఒక్కరే ఇవ్వగలుగుతారు" అని అంటారు. ఈ ప్రోమో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇది నెట్టింట వైరల్ అవుతోంది. రేపు మే 8న ఫుల్ ఇంటర్వ్యూని షేర్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు.

# రిలీజ్‌కు ముందే బయటపడ్డ సమంత?



శుభం సినిమాతో సమంత నిర్మాతగా మంచి సక్సెస్ అయితే సాధించేలా ఉంది. సినిమా సంగతి ఎలా ఉన్నా కూడా బిజినెస్, నాన్ థియేట్రికల్ హక్కులు మాత్రం బాగానే ఉన్నాయని సమాచారం. శుభం మూవీకి అయిన బడ్జెట్ కూడా చాలా తక్కువే అని టాక్. ఆ మొత్తం కూడా నాన్ థియేట్రికల్ ద్వారా వచ్చేసిందని అంటున్నారు. సమంత ప్రస్తుతం నిర్మాతగా 'శుభం' మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. మే 9న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నార. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వంలో ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత 'శుభం' చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, శ్రీనివాస్ గవిరెడ్డి, చరణ్ ముఖ్య పాత్రల్లో నటించారు. శ్రావణి, శ్రియా, షాలినీ ఫీమేల్ లీడ్స్‌గా నటించారు. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా సమంత ఎన్నో విషయాల్ని పంచుకున్నారు.సమంత తన మనసుకు నచ్చితేనే ఏ సినిమా అయినా చేశానని చెప్పుకొచ్చింది. శుభం చిత్రానికి సంబంధించిన కథతో చాలా కనెక్ట్ అయ్యానని, సీరియల్స్ అంటే మహిళలంతా కనెక్ట్ అవుతారని, చిన్నప్పుడు తాను కూడా ఇంగ్లీష్ సీరియల్ చూస్తుండే దాన్ని అని చెప్పుకొచ్చింది. తాను పెరిగి పెద్ద టీనేజ్‌లోకి వచ్చినా కూడా ఆ సీరియల్ మాత్రం కంప్లీట్ కాలేదని, ఇంకా సాగదీస్తూనే ఉన్నారని సమంత నవ్వేసింది.

ఇందులో సోషల్ సెటైర్లు ఉంటాయని, తాను ఎప్పుడూ కూడా సోషల్ మెసెజ్‌లు ఇవ్వాలని అనుకోలేదని తెలిపింది. ఇక సమంత వైజాగ్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఎంత ఆనందంగా, సంతోషంగా కనిపించిందో అందరికీ తెలిసిందే. ఇక శుభం టీంతో కలిసి సమంత స్టేజ్ మీదే స్టెప్పులు వేసింది. తన టీం అంతా కూడా గత వారం రోజుల నుంచి నిద్రలేని రాత్రులు గడుపుతోందని, వారిని చూస్తుంటే ఎంతో గర్వంగా, గౌరవంగా ఉందని చెప్పుకొచ్చింది. ఇక సమంత ఇప్పుడు నిర్మాతగా మొదటి ప్రాజెక్టుతో సేఫ్ అయినట్టుగా తెలుస్తోంది. రిలీజ్‌కు ముందుగానే టేబుల్ ప్రాఫిట్స్ ఉందని సమాచారం. డిజిటల్, శాటిలైట్ రైట్లతోనే సమంత గట్టెక్కిందని అంటున్నారు. ఇక థియేటర్ నుంచి వచ్చేదంతా కూడా బోనస్ అని తెలుస్తోంది. అంటే సమంతకు మొదటి సినిమా మంచి లాభసాటిగానే ఉందని చెప్పుకోవచ్చు. ఇలానే కంటెంట్‌ను నమ్ముకుని కొత్త వారితో ప్రయోగాలు చేస్తే పెద్ద రిస్క్ ఏమీ ఉండకపోవచ్చు.

# వంద కోట్ల క్లబ్బులో 'రెట్రో'..



సూర్య, కార్తిక్ సుబ్బరాజ్ కాంబోలో రెట్రో మూవీ మే 1న వచ్చిన సంగతి తెలిసిందే. రెట్రో సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. ఈ మూవీకి వచ్చిన టాక్‌కి.. నిర్మాతలు వదులుతున్న పోస్టర్లకు సంబంధం లేకుండా ఉంది. డే వన్ ఎంత వచ్చిందో ప్రకటించారు. మళ్లీ గ్యాప్ ఇచ్చి ఏకంగా వంద కోట్ల పోస్టర్‌ను రిలీజ్ చేశారు. రెట్రో చిత్రానికి 104 కోట్లకు పైగా గ్రాస్ వచ్చిందని పోస్టర్ రిలీజ్ చేయగా.. అది ప్రస్తుతం వైరల్ అవుతోంది.

సూర్య, పూజా హెగ్డే కాంబోలో తెరకెక్కిన రెట్రో చిత్రం మే 1న విడుదలైంది. రెట్రో మూవీకి మిక్స్డ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. తెలుగులో అయితే రెట్రోకి డిజాస్టర్, డివైడ్ టాక్ వచ్చింది. తమిళంలో ఓ మోస్తరుగా పర్వాలేదనిపించే టాక్‌ను సొంతం చేసుకుంది. కార్తిక్ సుబ్బరాజ్‌కి, సూర్యకి కమర్షియల్ హిట్ లేక చాలా కాలమే అవుతోంది. ఈ ఇద్దరికీ రెట్రో మూవీతో మంచి సక్సెస్ వస్తుందని అంతా అనుకున్నారు. కానీ రెట్రో మూవీ ఆశించిన టాక్‌ను సొంతం చేసుకోలేకపోయింది.

రెట్రో మూవీకి డే వన్ మంచి వసూళ్లు వచ్చాయని ప్రకటించారు. కేవలం తమిళ నాడులోనే 17 కోట్లకు పైగా గ్రాస్ వచ్చిందని, అదే సూర్య కెరీర్ హయ్యస్ట్ అని అన్నారు. ఇక వరల్డ్ వైడ్‌గా రెట్రో మూవీకి 45 కోట్లకు పైగా గ్రాస్ వచ్చిందని తెలిపారు. ఇక మళ్లీ రెండో రోజు, మూడో రోజు, నాలుగో రోజు వసూళ్లను ప్రకటించలేదు. ఇప్పుడు ఏకంగా వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయిందని పోస్టర్ రిలీజ్ చేశారు.

ఇక ఇప్పుడు రెట్రో మూవీకి తెలుగులో అయితే ఆదరణ ఏమీ కనిపించడం లేదు. అసలు ఈ మూవీ ఒకటి రిలీజ్ అయిందనే విషయాన్ని కూడా పట్టించుకోవడం లేదు. ఇక్కడంతా కూడా నాని హిట్ 3 సందడి కనిపిస్తోంది. గత నాలుగైదు రోజుల నుంచి హిట్ 3 టాలీవుడ్ బాక్సాఫీస్‌కి ఊపిరిపోస్తోంది. ఏప్రిల్ నెలలో టాలీవుడ్ అంతా వెలవెలబోయింది. ఇక ఈ హిట్ 3 మూవీతో ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సందడి అయితే కనిపిస్తోంది.

సూర్య రెట్రో మూవీని సోషల్ మీడియాలో జనాలు ఏకిపారేస్తున్నారు. కానీ కలెక్షన్స్ మాత్రం వస్తున్నాయని నిర్మాణ సంస్థ ప్రకటిస్తోంది. కలెక్షన్ల పోస్టర్ చూస్తుంటే మాత్రం నిర్మాతలైన సూర్య, జ్యోతికలకు మంచి లాభాలు అయితే వచ్చినట్టు అనిపిస్తోంది. రెట్రో మూవీ ఎక్కువ మందికి నచ్చిందని, చాలా తక్కువ మందికి నచ్చలేదని, నచ్చని వారికంటే నచ్చిన వారి సంఖ్యే ఎక్కువగా ఉందని, అది తనకు చాలా సంతోషంగా ఉందని కార్తిక్ సుబ్బరాజ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మరి ఈ 104 కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా ప్రకటించిన టీం.. ఏ ఏ ఏరియాల్లో ఎంతెంత వచ్చిందనే విషయాన్ని చెప్పడం లేదు. తెలుగులో మాత్రం ఈ మూవీకి దారుణమైన పరాభవం ఎదురైనట్టుగా తెలుస్తోంది. ఈ చిత్రంలో పూజా హెగ్డే లుక్స్, యాక్టింగ్‌పై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందించారు.

# సంక్రాంతికి వస్తున్నాం బాటలో...

నితిన్ హీరోగా, శ్రీలీల హీరోయిన్ గా నటించిన చిత్రం 'రాబిన్ హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించింది. థియేటర్లలో ఫ్లాప్ అయిన ఈ హీస్ట్ కామెడీ ఇప్పుడు స్మాల్ స్క్రీన్ మీద అలరించడానికి రెడీ అయింది. తాజాగా మూవీ డిజిటల్ ప్రీమియర్ డేట్ ఫిక్స్ అయింది.

నితిన్ హీరోగా నటించిన రీసెంట్ మూవీ 'రాబిన్ హుడ్'. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ హీస్ట్ కామెడీలో శ్రీలీల హీరోయిన్ గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ చిత్రం మార్చి 28న రిలీజ్ అయింది. ప్రమోషనల్ కంటెంట్ తో ఆడియన్స్ దృష్టించిన ఆకర్షించిన ఈ చిత్రం.. థియేటర్లలో పెద్దగా అలరించలేకపోయింది. మిక్స్డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ దగ్గర నిలబడలేకపోతుంది. దీంతో నితిన్ ఖాతాలో మరో ఫ్లాప్ గా మిగిలిపోయింది. అయితే ఇప్పుడు ఈ మూవీ స్మాల్ స్క్రీన్ మీదకు రావడానికి రెడీ అయింది.

'రాబిన్ హుడ్' సినిమా డిజిటల్ రైట్స్, శాటిలైట్ హక్కులు 'జీ గ్రూప్' దగ్గర ఉన్నాయి. ఇటీవల కాలంలో ఎంత పెద్ద హిట్టయిన సినిమా అయినా నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. అందులోనూ బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైంది కాబట్టి, నితిన్ మూవీ కూడా నాలుగు వారాల్లోనే డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లోకి



వస్తుందని అందరూ భావించారు. కానీ ఐదు వారాలు గడిచినా ఈ చిత్రాన్ని ఓటీటీలో అందుబాటులోకి తీసుకురాలేదు. తాజాగా ఈ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్ అయింది.ఇంతకముందు 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి కూడా 'జీ' సంస్థ ఇదే స్ట్రాటజీ ఫాలో అయింది. వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతికి బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఆ తర్వాత ఒకేసారి జీ 5 ఓటీటీ, జీ తెలుగు ఛానల్స్ లో టెలికాస్ట్ అయింది. దీనికి రెండు వేదికల పైనా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీఆర్పీలో సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు 'రాబిన్ హుడ్' సినిమాకి కూడా అదే స్ట్రాటజీ ఫాలో అవుతున్నారు.'రాబిన్‌హుడ్' సినిమాతో ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ తెరంగేట్రం చేసారు. రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్, షైన్ టామ్ చాకో, మైమ్ గోపీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీవీ ప్రకాష్ సంగీతం సమకూర్చారు.

# స్టెప్పులు వేసిన మహానటి



సమంత ప్రస్తుతం శుభం మూవీ కోసం బాగానే కష్టపడుతోంది. ప్రమోషనల్ సాంగ్‌లో సమంత వేసిన స్టెప్పుల్ని ఇప్పుడు వైరల్ చేస్తున్నారు. సమంత వేసినట్టుగా సెలెబ్రిటీలంతా స్టెప్పులు వేస్తూ శుభంని ముందుకు తీసుకు వెళ్తున్నారు. కీర్తి సురేష్ కూడా సమంత కోసం వచ్చింది. మే 9న స్పెషల్ డే అని కీర్తి సురేష్ గుర్తు చేస్తూ శుభంకి కంగ్రాట్స్ తెలిపింది.

సమంత ప్రస్తుతం 'శుభం' మూవీతో తన లక్‌ను టెస్ట్ చేసుకునేందుకు రెడీ అవుతోంది. ఇన్నేళ్లు నటిగా ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్స్ చూసింది సమంత. ఇక కరోనా టైంలో మయోసైటిస్‌తో బాధపడటం, ఆ తరువాత నటించేందుకు ఎక్కువ గ్యాప్ తీసుకోవడంతో ఇలా నిర్మాణంలోకి రావాలనే ఆలోచన వచ్చిందట. అలా నిర్మాతగా మారాలని అనుకున్నప్పుడు ఎన్నో కథల్ని వినేసిందట. అందులో ఈ 'శుభం' కథ మాత్రం తన మనసుని తాకిందని సమంత తెలిపింది.

వైజాగ్‌లో జరిగిన శుభం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సమంత సందడి చేసింది. శుభం టీంతో కలిసి సమంత స్టేజ్ మీద స్టెప్పులు వేసింది. ఇదొక ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని, సినిమా చూసిన తరువాత అందరూ ఓ స్మైల్‌తో ఇంటికి వెళ్తారని సమంత చెప్పుకొచ్చింది. రెగ్యులర్ హారర్, కామెడీ టైపులో మాత్రం ఉండదని, ఈ చిత్రంపై తనకు ఎంతో నమ్మకం ఉందని సమంత తెలిపింది. ఈ మూవీ చాలా బాగా వచ్చిందని, అందరికీ నచ్చుతుందని సమంత చెప్పుకొచ్చింది.

సమంత శుభం మూవీ ప్రస్తుతం టేబుల్ ప్రాఫిట్స్‌లో ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సమంతకు నాన్ థియేట్రికల్ ద్వారా చాలానే వచ్చిందని అంటున్నారు. శుభం మూవీకి కాస్త ఎక్కువ బడ్జెట్ అయిందని సమంత చెప్పినా కూడా.. అదేమీ ఎక్కువ కాదని అంటున్నారు. శుభం మూవీ మీద పెట్టిందంతా కూడా నాన్ థియేట్రికల్ నుంచే వచ్చిందని అంటున్నారు. ఇక థియేటర్లో వచ్చేదంతా కూడా లాభమే అని చెబుతున్నారు.

ఇలాంటి తరుణంలో సమంత తన మూవీని వీలైనంతగా ప్రమోట్ చేసుకుంటోంది. ప్రమోషనల్ సాంగ్ కోసం సమంత స్టెప్పులు వేసింది. ఇక ఇప్పుడు సమంత కోసం టాలీవుడ్ సెలెబ్రిటీలు స్టెప్పులు వేస్తున్నారు. చిన్మయి, రాహుల్, నందినీ రెడ్డి, శిల్పా రెడ్డి ఇలా అందరూ కూడా సమంతలా స్టెప్పులు వేస్తున్నారు. శుభం ప్రమోషనల్ సాంగ్‌కు తాజాగా కీర్తి సురేష్ కాలు కదిపింది. సమంత కోసం ఇది చేస్తున్నాను అని చెప్పుకొచ్చింది. మే 9న ఏడేళ్ల క్రితం మహానటి అంటూ ఓ అద్భుతం జరిగిందని కీర్తి సురేష్ చెప్పుకొచ్చింది. మళ్లీ మే 9న సమంత నిర్మాతగా శుభం చిత్రం వస్తోండటం ఆనందంగా ఉందని, ఆ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కీర్తి సురేష్ పోస్ట్ వేసింది. ప్రస్తుతం కీర్తి సురేష్ వేసిన స్టెప్పులు వైరల్ అవుతున్నాయి.

# 'నేనూ సెయింట్ ఫ్రాన్సిస్‌లోనే చదివా..



అనుదీప్ జాతి రత్నాలు తరువాత మళ్లీ ఆ స్థాయిలో మెప్పించలేకపోయాడు. శివ కార్తికేయన్‌తో ప్రిన్స్ అనే మూవీని తీసి బోల్తా కొట్టాడు. కానీ అనుదీప్ రాసిన రైటింగ్, అతని కామెడీ టైమింగ్ మాత్రం క్లిక్ అయింది. శివ కార్తికేయన్ రేంజ్‌కి సరిపోని ఆ కథతో అనుదీప్ ప్రయోగం చేశాడని చెప్పాలి. ఈ సారి చాలా గ్యాప్ తీసుకున్న అనుదీప్ ఫంకీ అనే మూవీని స్టార్ట్ చేశాడు. అసలే ఫ్లాపుల్లో కొట్టుమిట్టాడుతున్న విశ్వక్ సేన్‌తో అనుదీప్ ఈ ఫంకీని ప్రారంభించాడు. విశ్వక్ సేన్ చివరగా లైలా అంటూ దారుణమైన ఫ్లాప్‌ని ఖాతాలే వేసుకున్నాడు. కెరీర్ స్టార్టింగ్‌లో ఉన్న కసి, ఆ ప్యాషన్ ఇప్పుడు కనిపించడం లేదని, కేవలం మాస్ మంత్రం జపిస్తూ, రెగ్యులర్ రొటీన్ కమర్షియల్ చిత్రాలు చేస్తూ మూసధోరణిలో ఉంటున్నాడని విమర్శిస్తున్నారంతా.

మరి ఇప్పుడు విశ్వక్ ఈ ఫంకీతో అయినా కం బ్యాక్ ఇస్తాడేమో చూడాలి.విశ్వక్ సేన్ ప్రస్తుతం సెట్‌లో అనుదీప్ చేస్తున్న హంగామాను రికార్డ్ చేసి సోషల్ మీడియాలో వదిలాడు. హీరోయిన్‌తో, ఇంకో ఆర్టిస్ట్‌తో అనుదీప్ ముచ్చట్లు పెడుతూ కనిపించాడు. సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ అని అమ్మాయి చెబితే.. నేను కూడా అందులోనే చదివాను అని అనుదీప్ అంటాడు. అది అమ్మాయి కాలేజ్ కదా? నువ్వు ఎలా చదివావ్ అని అంటే.. ఓ ఇప్పుడు అలా మార్చారా? అని అనుదీప్ కవర్ చేస్తాడు. 1979 నుంచే మార్చారు అంటూ లేడీ ఆర్టిస్ట్ కౌంటర్ వేసింది.

ఇక ఇంటర్ కోర్స్ చేసేందుకు జాయిన్ అయ్యానంటూ అనుదీప్ మళ్లీ ఏదో కవర్ చేసేందుకు ప్రయత్నించాడు. ఇదంతా కూడా విశ్వక్ సీక్రెట్‌గా రికార్డ్ చేస్తూనే ఉన్నాడు. చివరకు ఇదంతా రికార్డ్ చేస్తున్నాడని అనుదీప్ తెలుసుకోవడంతో ఆపేయ్ మామ అని అరిచేస్తాడు. అలా మొత్తానికి దర్శకుడు, హీరో, హీరోయిన్ సెట్‌లో ఫన్నీగా ఎంజాయ్ చేస్తున్నారని అర్థం అవుతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,